నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 14, మార్చి 2023 16 పేజీలు



## ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**



2లో...



- నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉన్నా వర్గ పోరుతో రెండు పర్యాయాలు ఓటమి
- బరిలో అద్దంకి, అన్నెపర్తి జ్ఞానసుందర్, నాగరిగారి ప్రీతం, వడ్డెపల్లి రవి, గుడిపాటి నర్సయ్య

## తుంగతుర్తి కాంగ్రెస్ టికెట్..

# ఎవరికో?







**తిరుమలగిరి, ప్రభాతవార్త :** గతంలో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేది. మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హయాంలో పార్టీ పటిష్టతగా ఉండేది. టిఆర్ఎస్ ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్ కావడంతో ఒక పర్యాయం టిడిపి గెలుపొందింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటికి రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ కొద్ది మెజార్టీతో ఓటమి పాలైంది. ఆనాటి నుండి కాంగ్రెస్‌లో వర్గపోరు కుమ్ములాటగా మారింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి నాయకులంతా ఏకమైతే పార్టీకి మంచి భవిష్యత్ కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**వర్గ పోరుతో కార్యకర్తల్లో అయోమయం**

2 లో..







- పరీక్షా సమయం దాటితే అనుమతించరు
- హైపవర్ కమిటీల నియామకం
- పకడ్బందీ పరీక్షల నిర్వహణకు ఆదేశాలు

## ఒక్క నిముషం ఆలస్యమైనా

# నో ఎంట్రీ

**నడిగూడెం, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. పలు కళాశాలల్లో సోమవారం ఇన్విజిలేటర్ల సమావేశాలు నిర్వహించి సూచనలిచ్చారు. నేడు మరి కొన్ని కళాశాలల్లో ఇన్విజిలేటర్ల సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సారి కూడా ఉదయం 9 గంటల వరకు పరీక్షా కేంద్రంలోకి వెళ్లాల్సి ఉంటుంది. లేని పక్షంలో ఎట్టి పరిస్థితుల్లో పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరు. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. సోమవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంటర్ బోర్డు కమీషనర్ నవీన్ మిట్టల్, అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో సదరు విషయాలను స్పష్టం చేశారు. 9 గంటలు దాటితే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదనే విషయమై స్పష్టత ఇచ్చారు.

పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేలా రవాణా సౌకర్యాలు కల్పి ంచాలని పలువురు విద్యార్థులు. తల్లిదండ్రులు కోరుతున్న నేపథ్యంలో పరీక్షా సమయానికి అవసరమైతే ఆర్‌టిసి బస్సులు నడిపేలా చర్యలు



2లో...



2లో...

## ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**: జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**





## బిజెపి మతోన్మాద భావాజలాన్ని ఎండగట్టడం కోసమే సిపిఎం జన చైతన్య యాత్రలు

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

2లో...

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి మతోన్మాద భావాజాలాన్ని తిప్పి కొట్టడం కోసమే ప్రజల మధ్య మతోన్మాద భావాజలాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపించడం కోసం సిపిఎం జన చైతన్య యాత్రలను నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం పట్టణంలోని గట్టు శ్రీరాములు



## బాధితులకు సత్వర న్యాయం

**సూర్యాపేట జిల్లా ఎస్పీ అపూర్వరావు**

2లో...

## తుంగతుర్తి కాంగ్రెస్ టికెట్ ఎవరికో..?

(మొదటి పేజీ తరువాయి..)

రెండు పర్యాయాలు అధిష్టాన నుంచి అద్దంకి దయాకర్ టికెట్ కోసం అనేక ప్రయత్నాలు చేసి టికెట్ పొంది ఓటమి పాలయ్యాడు. ముచ్చటగా మూడవసారి నాకే టికెట్ అంటూ ప్రయత్నాలు లేకపోలేదు. కార్యకర్తలతో నియోజకవర్గంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధిష్టానంలో పలుకుబడి ఉన్నప్పటికి నియోజకవర్గంలో అద్దంకికి వర్గ పోరు తప్పడం లేదు. ఇదే క్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం నుండి పార్టీ టికెట్ కోసం అన్నెపర్తి జ్ఞానసుందర్, వడ్డేపల్లి రవి, నాగరిగారి ప్రీతం, గుడిపాటి నర్సయ్య ఎవరికి వారు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పోటాపోటీ నెలకొన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి, గతంలో రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయిన అద్దంకి ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో అతని మీద అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. అతను హైదరాబాదులో ఉంటూ టి.విలకే పరిమితం కావడంతో కార్యకర్తలలో అసహనం కనిపిస్తుందంటున్నారు. అదే కాకుండా గతంలో ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహించిన రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కార్యకర్తలకు అండగా ఉన్నారు. 2018 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమికి కారణమైన ఇండిపెండెంట్ అభ్యర్థి వడ్డెపల్లి రవి, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీలో చేర్చుకోవడాన్ని కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. రాంరెడ్డి వర్గం వారు అద్దంకి వర్గం వారిని తిరగనీయకుండా అడ్డుకుంటున్నారని అద్దంకి కార్యకర్తలు చెప్పుతున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కార్యకర్తలు పట్టుదలతో ఉన్న నాయకులలో వర్గపోరు ఉండడంతో ఓటమి పాలు కాక తప్పడం లేదు. 2018 ఎన్నికలలో 1800 పై చిలుకుతోనే టిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ గెలిచిన విషయాన్ని కార్యకర్తలు గుర్తు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ఇలానే కొనసాగితే బిఆర్ఎస్ పార్టీకే గెలుపు ఖాయమని కార్యకర్తలలో ఊహగానాలు వెలువడుతున్నాయి.

### కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికో..?

రాబోయే ఎన్నికలలో తుంగతుర్తి కాంగ్రెస్ నుంచి టికెట్ ఎవరికి ఇస్తారో అని కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. రెండుసార్లు ఓటమి పాలైన అద్దంకి దయాకర్, గుడిపాటి నర్సయ్య ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ కార్యకర్తగా పనిచేస్తున్న అన్నెపర్తి జ్ఞానసుందర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం, వడ్డెపల్లి రవి టికెట్ కోసం ఎవరికి వారు ప్రయత్నం చేసుకుంటున్నారు. వీరిని కాకుండా కొత్త నాయకున్ని తెర మీదకు తీసుకొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజల్లో చర్చగా మారింది.

### అభ్యర్థిని ఆరు నెలల ముందు ప్రకటించాలి

తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే అభ్యర్థిని ఆరు నెలల ముందే ప్రకటించాలని నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. అదే కాకుండా ఈ నియోజకవర్గానికి ఉమ్మడి నల్గొండ జిల్లా అంటే యాదాద్రి భువనగిరిలో రెండు మండలాలు, నల్గొండలో ఒక మండలం, సూర్యాపేటలో ఆరు మండలాలు మూడు జిల్లాల సంగమంగా ఉంది. సూర్యాపేట జిల్లాలో అధికంగా ఆవాస తండాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గానికి ముందస్తుగా అభ్యర్థిని ప్రకటిస్తే గ్రామాలలో అభ్యర్థి నేరుగా తిరిగి కార్యకర్తలందరిని కలుసుకునే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా వర్గపోరు ఉన్న ఈ నియోజకవర్గంలో అందరిని ఒకటిగా చేసి ఏకదాటిపై నడిపించే సత్తా ఉన్న నాయకుడైతే బాగుంటుందని ప్రజలలో చర్చగా ఉంది. ఏదేమైనప్పటికి ఇక్కడ నుండి కాంగ్రెస్ పార్టీ గెలవాలనుకుంటే మాదిగ సామాజిక వర్గం నుండి నాయకున్ని నియమించినట్లయితే బాగుంటుందని ప్రజల్లో చర్చగా ఉంది. ఏదేమైన అభ్యర్థిని మాత్రం ఆరు నెలల ముందే ప్రకటిస్తే బాగుంటుందని ప్రజల్లో చర్చగా మారింది.

## ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ఈనెల 15 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తెలిపారు. ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సోమవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇంటర్మీడియేట్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8న సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయిలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించాలని, విద్యార్థులు పరీక్షలు రాసెందుకు నల్లగొండ జిల్లాలో 47 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో 22 ప్రైవేట్ కళాశాలల్లో, 12 ప్రభుత్వ కళాశాలల్లో, 3 మోడల్ పాఠశాలల్లో, 10 రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అన్ని సెంటర్లో సిసి కెమెరాలు, ఇతర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో మొదటి సంవత్సరం 14915 మంది, రెండవ సంవత్సరం 15761 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని కలెక్టర్ వెల్లడించారు.

ఇంటర్మీడియేట్ పరీక్షలకు సంబంధించిన సందేహాల నివృత్తికి జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు : జిల్లాలో ఇంటర్మీడియేట్ విద్య అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రూమ్ 9100757561, 7670894785 నెంబర్లకు ఫోన్ చేసి పరీక్ష నిర్వహణలో తమ సమస్య, సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. అంతకు ముందు రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ పరీక్షలు విద్యార్థి జీవితానికి మలుపు లాంటివని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని అందువల్ల విద్యార్థులకు ఏర్పాట్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాలలో తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నాపత్రాలను తీసుకెళ్లడం, తీసుకరావడంలో పూర్తి భద్రత, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ కిట్, వైద్యులతో పాటు విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి వచ్చే విధంగా ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టిసి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరీ మరియు ఇంటర్ పరీక్షల విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అవుతున్న దృష్ట్యా ముందుగానే ఆయా పరీక్ష కేంద్రాలకు ఆర్టిసి తగినన్ని బస్సులు నడపాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్య శాఖ తరపున ఏఎన్ఎంతో పాటు, మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలని పోలీసు, రెవిన్యూ అధికారులు పరీక్ష కేంద్రాల చుట్టు పక్కల ఎక్కువ మంది గుమీ కూడకుండా చర్యలు తీసుకోవాలని, జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని, సిసి టీవీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్షల నిమిత్తమై రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని 040 24601010 లేదా 040 24655027 నెంబర్లతో కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేసే విధంగా ఉంటుందని ఏప్రిల్ 4 వరకు ఇది పని చేస్తుందని స్టేట్ కంట్రోల్ రూమ్ లాగానే జిల్లా స్థాయిలో కూడా మినీ కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులు మానసిక ఆందోళన ఉన్న టెలి మానస్ హెల్ప్ లైన్ నెంబర్ 14416కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ తదితరులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, అధనపు ఎస్.పి.కె.ఆర్.కె. ప్రసాద్‌రావు, నల్లగొండ ఆర్‌డిఓ జయ చంద్రారెడ్డి, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి దస్రు నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, విద్యుత్, ఇతర సంబంధిత శాఖల అధికారులు జిల్లాస్థాయి నుండి ఈ వీడియోకాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## సిపిఎం జన చైతన్య యాత్రలు

ఫంక్షన్ హాల్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం విస్తృత స్థాయి సమావేశం కొండమడుగు నర్సింహ, దోనూరి నర్సిరెడ్డిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి మతోన్మాద భావజాలం రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు. సెక్యూలర్ భారత దేశంలో పాసిస్టు విధానాన్ని అమలు చేయాలని అనేక రకాలుగా బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజల మధ్య కులం, మతం పేరుతో వైశ్యమ్యాలను రెచ్చగొడుతూ సెక్యూలరిజాన్ని దెబ్బతీయాలని కుట్ర పన్నుతుందన్నారు. గత 8 ఏళ్ల కాలంలో కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకువచ్చిన ప్రజా ప్రయోజనకర పథకాలు తెలంగాణ రాష్ట్రానికి అందడం పక్కకు పెడితే ధరల పెరుగుదల మాత్రం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అతలాకుతలం చేశాయన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మతోన్మాద భావజాలంతో నింపాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయన్నారు. మహిళా హక్కులను కాలరాస్తూ రైతుల పొట్ట కొట్టే రైతు చట్టాలను తీసుకువచ్చి కార్పోరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పాలని కుట్ర పన్నుతుందన్నారు. రాష్ట్రాల హక్కులను హరించాలని కుట్రను భగ్నం చేయాలన్నారు. ప్రజా వ్యతిరేక, కార్మిక, విద్యార్థి, యువజన వ్యతిరేక, మహిళా వ్యతిరేక విధానాలను ప్రజల కండ్లకు కట్టినట్లుగా చూపించాలని ఆయన కోరారు. ఇదే లక్ష్యంతో జన చైతన్య యాత్రలను నిర్వహించాలన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ జన చైతన్య యాత్రలు ప్రజలను చైతన్యం చేయడం కోసం, బిజెపి అవలంబిస్తున్న మతోన్మాద విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు చైతన్యం చేయడం కోసం ఈ చైతన్య యాత్రలు చేస్తున్నామన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జాహంగీర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, బిజెపి మతోన్మాదభావాజాల వ్యాప్తిని అరికట్టడం కోసం ప్రజా చైతన్య యాత్రలను చేపట్టడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, మేక అశోక్‌రెడ్డి, మండల కార్యదర్శులు సిర్పంగి స్వామి, దయ్యాల నర్సిహా, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, జెల్లెల పెంటయ్య, పగిళ్ల లింగారెడ్డి, బబ్బూరి పోశెట్టి, బొడ్డుపల్లి వెంకటేశం, గుంటోజు శ్రీనివాసచారి, వెంకటనర్సు, గంగదేవి సైదులు, బండారు నర్సింహ్, దోడ యాదిరెడ్డి, మద్దెపురం రాజు, గడ్డం వెంకటేశం, వనం ఉపేందర్, రాచకొండ రాములమ్మ, ర్యాకల శ్రీశైలం, పోతరాజు జమాంగీర్, దూపటి వెంకటేశం, బండారు శ్రీరాములు, బత్తుల శ్రీశైలం, దండ హిమబిందు అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి..)

తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ తదితర సౌకర్యాలను కల్పించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. 45 నిమిషాలు ముందుగా విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. 15 నిమిషాలు ముందు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రాల్లోకి అనుమతించరు. ఈ విషయంలో సీఎస్, డీవోలు, ఇన్విజిలేటర్లు తగిన చర్యలు తీసుకోవాలని బోర్డు అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పరీక్షలు మరింత పకడ్బందీగా నడిపేందుకు గాను జిల్లా స్థాయిలో హైపవర్ కమిటీలు, జిల్లా పరీక్షల కమిటీలను నియమించారు. హైపవర్ కమిటీలో కలెక్టర్ కన్వీనర్‌గా ఉంటారు. జిల్లా ఎస్పీ, రీజనల్ జాయింట్ డైరెక్టర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి, ఓ సీనియర్ ప్రిన్సిపాల్, ఓ సబ్జెక్టు ఎక్స్‌పర్టు సభ్యులుగా ఉంటారు. పరీక్షా సమయంలో ఎప్పుడైనా ఈ కమిటీ సభ్యులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయవచ్చు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహించినా, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినా, ప్రశ్నాపత్రాల అకౌంట్, జవాబు పత్రాల బండిల్స్ అకౌంట్స్‌లో అవకతవకలు జరిగితే సీఎస్, డీవోలపై చర్యలు తీసుకునే అధికారం ఉంది. అదే విధంగా జిల్లా పరీక్షల కమిటీల్లో జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కన్వీనర్‌గా ఉంటారు. సీనియర్ ప్రిన్సిపాల్స్ సభ్యులుగా ఉంటారు. వీరు కూడా పరీక్షా సమయంలో కేంద్రాలను తనిఖీ చేసి సజావుగా పరీక్షలు జరిగేందుకు చర్యలు తీసుకుంటారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకునే అధికారం ఉంది. ఇంటర్ బోర్డు కమీషనర్ నవీన్ మిట్టల్ పరీక్షలు పారదర్శకంగా, కట్టుదిట్టంగా జరిపేలా అన్ని రకాల నియమ నిబంధనలు అమలు చేస్తున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం కూడా ఎప్పటికప్పుడు కేంద్రాలను తనిఖీ చేస్తారు. ఇన్విజిలేటరుల మాత్రం కేంద్రాల్లో ఇంటర్ బోర్డు జారీ చేసిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. పరీక్షా సమయానికి అర్ధగంట ముందే ఇన్విజిలేటర్లు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. విద్యార్థుల హాల్ టిక్కెట్లు, నెంబర్లు, సబ్జెక్టు, పేరు, మీడియం, సంతకాలు సరిగా ఉన్నాయా లేదా క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. అనుమానం వస్తే సీఎస్, డీవోలను సంప్రదించాలి. ఫోటో అటెండెన్స్ షీట్‌పై సంతకాలు చేయాలి. విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టుల ప్రశ్నాపత్రాలు ఇవ్వాలి. విధి నిర్వహణలో ఇన్విజిలేటర్లు ఏ మాత్రం అలసత్వం, నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవు. ఏది ఏమైనప్పటికీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పరీక్షల, ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుంది. లేని పక్షంలో వేటు పడక తప్పదు.

## ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి : విద్యుత్‌శాఖ మంత్రి

నూతనకల్, మార్చి 13, ప్రభాతవార్త:

ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి, ముత్యాల అమ్మవారు, పోతరాజుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనను పెంపొందింపచేసుకోవాలని ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీఏసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్న, రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఎస్ఏ రజాక్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గోపగాని వెంకటనారాయణ, మారిపెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డే బాధితులకు సత్వర న్యాయం

నల్లగొండ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త



ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన దాదాపు 30 మంది బాధితుల ఫిర్యాదులను పరిశీలించి దర్యాప్తు నిమిత్తం సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలని జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలని, చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, అప్పుడే ప్రజల్లో పోలీస్ వ్యవస్థ మీద నమ్మకం కలుగుతుందన్నారు.

# అధునాత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని....

## సమాజహితమైన పరిశోధనలకు శ్రీకారం చుట్టాలి

నల్లగొండ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్లగొండ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్, ఐసిఎస్ఎస్ఆర్, దక్షిణ ప్రాంతీయ కేంద్రం ఎస్ఆర్సి సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక శాస్త్రాల పరిశోధకులు, యువ అధ్యాపకులకు పరిశోధన పద్ధతులపై నిర్వహిస్తున్న మూడు రోజుల వర్క్‌షాప్ సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య చొల్లేటి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, కంప్యూటర్, ఇంటర్నెట్ తదితమ మాధ్యమాల ద్వారా సమాచార సేకరణ అత్యంత సులభంగా మారినందున నాణ్యమైన పరిశోధనలకు చక్కని



అవకాశం కలిగిందన్నారు. పరిశోధన కేవలం అలంకారప్రాయమైన డిగ్రీ కాదని, ఒక అంశంలో పిహెచ్‌డి అనేది అత్యున్నతమైన డిగ్రీ అయినందున ప్రమాణాలు పాటిస్తూ విలువలతో కూడిన పరిశోధనలు సమాజానికి అవసరమన్నారు. ప్రతి పరిశోధన సమాజ హితాన్ని కాంక్షించేదిగా, ఒక విలువను జోడించేదిగా ఉండాలన్నారు. పరిశోధకులు సైతం వారి పరిశోధన పత్రాలను యుజిసి గుర్తించిన జర్నల్స్‌లో మాత్రమే ప్రచురించాలని సూచించారు. మారుతున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక, వ్యాపార పరిస్థితులకు అనుగుణంగా ప్రస్తుత సరళిని విశ్లేషిస్తూ భవిష్యత్ అవసరాలను సవాళ్లను అంచనా వేయడానికి పరిశోధనలు దోహదపడాలన్నారు. అనంతరం పరిశోధకులకు ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ ఆకుల రవి, కోకన్వీనర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

మర్రిగూడ, మార్చి 13 ప్రభాతవార్త

మతోన్మాద బిజెపి విధానాలను ఎండగట్టేందుకు సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి 29 వరకు జరిగే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల సాధన కోసం కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ కార్పోరేట్ సంస్థలకు కంపెనీలకు ప్రజల ధనమును దోచి పెట్టే విధంగా మోదీ వారికి చట్టాలను రూపొందించడం సిగ్గుచేటని మండిపడ్డారు. 44




చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను, విద్యుత్ సవరణ బిల్లు పెట్టడంతో సబ్సిడీలను విచ్చేసి కార్పోరేట్ శక్తులకు అమ్మాలని చూస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పని దినాలను 100 నుండి 200 రోజులకు పెంచి కనీస వేతనం రోజుకు రూ. 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే అన్ని ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర చెల్లించేలా కొనుగోలు గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. జనచైతన్య యాత్రను జయప్రదం చేసేందుకు మండలాల్లో మండల సదస్సులు, జీపు ప్రచార జాతలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, రైతు సంఘం మండల నాయకులు సత్తయ్య, గడగోటి వెంకటేష్, నందిపాటి సుగుణమ్మ, పెరుమాండ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


నల్లగొండ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త




మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ఎలాంటి సమస్యలైనా ఎదుర్కోవచ్చని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి బి. దీప్తి అన్నారు. మహిళా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు, మెహందీ పోటీలను నిర్వహించారు. అనంతరం మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పురుషులతో సమానంగా మహిళలకు సమానమైన గౌరవం ఇవ్వాలని, లింగ వివక్ష తేడా చూపరాదన్నారు. ఈ సందర్భంగా చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, ఐఎంఎ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుచరితలు మాట్లాడుతూ మహిళలు, పురుషులు అనే భేదాభిప్రాయం లేకుండా మహిళలకు సమాజంలో సముచిత స్థానం ఇవ్వాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కెవి రమణాచారి మాట్లాడుతూ నేడు మున్సిపల్ కార్యాలయం నుండి పోలీస్ ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని, అక్కడ ఏర్పాటు చేసే కార్యక్రమంలో వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణశ్రీ, సఖి, భరోసా కేంద్రాల కోఆర్డినేటర్లు నళిని, మందాకిని, మెప్మా సీవో, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం


కనగల్, మార్చి 13 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎం. గౌరారం గ్రామానికి చెందిన నాగులవంచ యాదగిరిరావు అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ యాదగిరిరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుమారుడు విష్ణుకు రూ. 10 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్, రఘు, గణేష్, చంద్రశేఖర్, కోటేష్, సతీష్, నాగరాజు, పరమేష్, మధు, శ్రీను, రఘుపతిరావు, అర్జున్‌రావు, హరికృష్ణ, శ్రీను, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

కనగల్, మార్చి 13 ప్రభాతవార్త



చేపల వేటకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన జి. ఎడవెల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గంట శ్రీను(40) గ్రామ ఊర దక్షిణ చెరువులో చేపల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలికి వల తగిలి చెరువులో పడి మృతి చెందాడు. మృతుని భార్య గోపమ్మ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. మృతుని భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

శాలిగౌరారం, మార్చి 13 ప్రభాతవార్త



కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని రామాజీపురం గ్రామానికి చెందిన మాదు వీరయ్య ప్రమాదవశాత్తు మృతి చెందడంతో సోమవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో మృతుని కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల ప్రమాద భీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకు ఈ భీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ పక్షాన భీమా చేసి రూ. 2 లక్షల చెక్కును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, నాయకులు సామ చంద్రారెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 16న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నిడమనూరు, మార్చి 13 ప్రభాతవార్త

ఈ నెల 16న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బొల్లం జయమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రమోద్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కోరారు.

## తిరుమలగిరిలో దోబి ఘాట్ నిర్మించాలి

తిరుమలగిరి 13 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో దోబి ఘాట్ నిర్మించాలని సోమవారం మున్సిపల్ కమిషనర్‌ను రజక సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ దోబి ఘాట్ నిర్మాణం కోసం 2 కోట్ల రూపాయలు కేటాయించినట్లు వెంటనే మున్సిపాలిటీ కేంద్రంలో భూమిని అప్పగించి పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి భిక్షం, నాగరాజు, నరేష్, దామెర నరేష్, ఆమనగంటి వెంకటేష్, ప్రవీణ్, పులిమామిడి మహేష్, ఆమనగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేట వద్ద రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:





యాదగిరిగుట్ట మండలం రామాజీపేట స్టేజీ వద్ద సోమవారం హైదరాబాద్-వరంగల్ నేషనల్ హైవేపై రామాజీపేట గ్రామపంచాయతీ ట్రాక్టర్, బైక్‌లు ఢీ కొనగా ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొక వ్యక్తికి తీవ్రగాయాలు పాలయ్యాడు. కాగా హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మోదినిగూడెంలో సిసి రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న నకిరేకల్ జెడ్పిటిసి మాధ ధనలక్ష్మి నగేష్‌గౌడ్

**నకిరేకల్, మార్చి13, ప్రభాతవార్త:**

అన్ని విధాలుగా నకిరేకల్ మండలం మోదినిగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో రూ. 30లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్లను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు ఎవరు ఏనాడు చేయని అభివృద్ధి మోదినిగూడెంని అన్ని విధాలుగా మౌలిక వసతులతో అభివృద్ధి చేసిన ఘనత నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకే దక్కిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు గ్రామములో రూ.30లక్షల పైచిలుకు వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు పనులను, పరిశీలించడం జరిగింది. అనంతరము అన్ని వార్డులను పర్యటించి అనారోగ్యానికి గురై ఇటీవల హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వలిశెట్టి సైదులుని పరామర్శించి ఎమ్మెల్యే సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, యూత్ అధ్యక్షులు పేర్ల



కృష్ణకాంత్, గ్రామశాఖ అధ్యక్షులు వలిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పవన్, వార్డు మెంబర్స్ వలిశెట్టి రేణుక, రవీందర్, కుర్ర సైదులు, యాదవ సంఘం ఉపాధ్యక్షులు పగడాల పుల్లయ్య, కుర్ర సంతోష్, నాయకులు జ్యోతిబసు, సుక్క, ఎల్లయ్య, బొడ్డుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో తొలి వెలుగు కవయిత్రి మొల్ల మాంబ జయంతి వేడుకలు

**నకిరేకల్, మార్చి13, ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో నకిరేకల్ నియోజకవర్గ శాలివాహన ప్రధాన కార్యదర్శి దొమ్మాటి సైదులు ప్రజాపతి ఆధ్వర్యంలో ఘనంగా మొల్ల మాంబ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి శాలివాహన నాయకులు మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయల కాలంలో తొలి వెలుగు కవయిత్రిగా మొల్లమాంబ గుర్తింపు పొందిందన్నారు. వాల్మీకి రచించినటువంటి రామాయణాన్ని తెలుగులో కేవలం ఐదు రోజుల్లో అనువదించినటువంటి మహాప్రజ్ఞాశాలి అని కొనియాడారు. 1500 సంవత్సరం మార్చి 13న నెల్లూరు జిల్లా గోపవరం గ్రామంలో కేశనకు జన్మించిందని ఈమె రామ భక్తురాలని మహిళలు మొల్ల మాంబను మహిళలు ఆదర్శంగా తీసుకొని వెళ్లాలని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నడికుడి



ఉమారాణి వెంకటేశ్వర్లు మాజీ వార్డు మెంబర్ సాకుంట్ల నరసింహ, మారపాక నర్సయ్య, మాజీ వార్డు మెంబర్ వేమవరపు నరసింహ, షేరాజుపల్లి వీరాస్వామి, గంగాధర్ యోగానందం ఏడుకొండల వెంకన్న, నడికుడి సైదులు, కంభంపాటి సైదులు, సాగుంట్ల జానీ, ఘర్షకోటి జనార్దన్, నడికుడి హేమంత్ పాలవెల్లి నాగరాజు, ప్రశాంత్, అంజి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# తిప్పర్తి ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర పరిశీలకుని సందర్శన

**తిప్పర్తి, మార్చి13, ప్రభాతవార్త:**



విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ పరిశీలకులు మాదగోని శంకరయ్య అన్నారు. సోమవారం బాలుర, బాలిక ఉన్నత పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పదవ తరగతిలో వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణతో బోధించాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. జిల్లా విద్యాశాఖచే సరఫరా చేయబడిన అభ్యాస దీపికలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. రానున్న 20రోజులు ప్రతి అంశాన్ని శ్రద్ధతో చదవాలని, మొబైల్ ఫోన్లు, సినిమాలు, ఫంక్షన్స్‌కు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు చివనేని వెంకటమ్మ, ఉపాధ్యాయులు చిటుప్రోలు సదానందం, శ్రీనివాసులు, భిక్షపతి, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్, మంజులత, జ్యోతి, అంజలీ దేవి, సుభాషిణి, నాగమణి, హేమీమ పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ నాయకుని విగ్రహావిష్కరణ

**నార్కట్‌పల్లి, మార్చి 13 ప్రభాతవార్త**

అమ్మనబోలు టీఆర్ఎస్ నాయకుడు నల్ల కరుణాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి అమ్మనబోలు గ్రామ పంచాయితీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసిన వారు సదా వారి గుండెల్లో ఉంటారని అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం వరలక్ష్మీ రాంరెడ్డి, ఉప సర్పంచ్ ఎడమ జాన్ రెడ్డి, వార్డు సభ్యులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆడబిడ్డల గొంతుక శ్రీమతి కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుక

**గుర్రంపోడ్, మార్చి13, ప్రభాతవార్త:**



పాల్వాయి గ్రామంలో ఎంపి కోటిరెడ్డి ఆదేశాల మేరకు గుర్రంపోడ్ మండల జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్‌ల సలహా మేరకు రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ కవిత జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగున వేయ బడిన తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను విశ్వవీధుల్లో నిల బెట్టిన మన బతుకమ్మ కల్వకుంట్ల కవితకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే భవిష్యత్తు కార్యాచరణలపై బిఆర్ఎస్ కార్యకర్తలకు సలహాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు పాల్వాయి గ్రామ మాజీ సర్పంచ్ అచ్చాలు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరెడ్డి సత్య నారాయణ, మేకల వెంకన్న, బొడ్డుపల్లి జానయ్య, కట్టెబోయిన యాదయ్య, బొడ్డుపల్లి నరసింహ, బొడ్డుపల్లి శ్రీను, శివ, కొట్టగిరి, వెంకటాపురం విష్ణు, వడ్లపల్లి మహేందర్‌రెడ్డి, వెంకటాపురం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీగణపతి హోమం

**నార్కట్‌పల్లి,మార్చి 13 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో లక్ష్మీగణపతి హోమం ఘనంగా నిర్వహించారు.వినాయకుడు విఘ్న నాయకుడు, ఆయన కరుణ పొందాలంటే సదా ఆయనను కొలుచుకోవాలనే సంకష్ట చతుర్థి రోజున లక్ష్మీగణపతి హోమాన్ని నిర్వహించాలని, భక్తులతో సామూహికంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అన్నారు.కార్యక్రమంలో కళ్యాణపసునూరి దయా కర్, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, కవిత, రమాదేవి పారిజాత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్కాలర్‌షిప్‌కి ఎంపికైన పాల్వాయి విద్యార్థిని

**గుర్రంపోడ్, మార్చి13, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వాయిలో 8వ తరగతి చదువుచున్న కుమారి తల్లోజు సాధృశ్య జాతీయస్థాయి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు సి.హెచ్. వెంకటరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గత 4 సంవత్సరాల నుండి తమ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా విజేత కుమారి తల్లోజు సాధృశ్యను మరియు ఎన్ఎం ఎంఎస్ ఇన్‌చార్జి ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్న పసునూరి శ్రీనివాస్‌ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కకుడాల శ్రీనివాస్, వై.రమణ, ఎండి అన్వర్, పాషా, నెలంటి వెంకటేశ్వర్లు, రమావత్ రమేష్, ఈ. విష్ణుకాంత, నర్సిరెడ్డి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూంలకై నిరసన

**దేవరకొండ,మార్చి13,ప్రభాతవార్త:**



డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వకపోవడంతో దేవరకొండ పట్టణానికి చెందిన జంగాల కాలనీవాసులు సోమవారం పట్టణ శివారులోని డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులను గుర్తించకుండా ఒక్కొక్కరికి 2 ఇండ్లు ఎలా మంజూరు చేస్తారని అధికారులను వారు ప్రశ్నించారు. అర్హులైన తమకు ప్రభుత్వ ఇండ్లు ఇవ్వకపోవడంపట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. జంగాల కాలనీ మహిళలు ఆర్డీవో కార్యాలయంలో తమకు ఇళ్ళు ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం కొండబీమనపల్లి శివారులో డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద ధర్నా నిర్వహించారు. తమకు డబుల్ బెడ్రూంలు ఇచ్చేంతవరకు ప్రస్తుత డబుల్ బెడ్‌రూం ఇండ్ల లో నివాసం ఉంటామని భీష్మించుకుని కూర్చోవడంతో సంఘటనా స్థలానికి డిఎస్పీ మేక నాగేశ్వర్‌రావు, ఆర్‌డివో గోపిరాం, ఆర్ఐ వెంకటేశ్వర్లు విచ్చేసి ఇండ్లు రాని అర్హులకు న్యాయం చేస్తామని, నివేదిక జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలపడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రామకృష్ణ, భారతమ్మ, లావణ్య, శ్యాం, రేణుక శివ, శ్రీలత, ఆనంద్,మహేష్, విజయ, స్వామి, దామోదర్, సుభద్ర ,శేఖర్ జనార్దన్ , చందర్,చందు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**దేవరకొండ,మార్చి13,ప్రభాతవార్త:**




గ్రామ పంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని దేవరకొండ ఎంపిడివో కార్యాలయం ముందు సోమవారం తెలంగాణ గ్రామ పంచాయితీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి పాల్గొని మాట్లాడుతూ గత 5నెలలు నుండి కార్మికుల వేతనాలు విడుదల చేయకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని,గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్క రించాలని లేకుంటే ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకట్‌రాములు, మండల కార్యదర్శి అలిమోని మల్లయ్య, గ్రామపంచాయితీ కార్మిక సంఘం మండల కార్యదర్శి జిల్లా వీరయ్య, అధ్యక్షులు వలబోతు నరసింహ, ఉపాధ్యక్షులు పండ్ల అంజమ్మ, కార్మికులు ఎర్ర సుమిత్ర, శివయ్య, వెంకటమ్మ, వెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం


ఆలేరు, మార్చి 13, ప్రభాతవార్త:




ఆలేరు మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ సమావేశంకు 14 మంది సర్పంచ్‌లకు, గాను 4 సర్పంచ్‌లు హాజరై తూతూ మంత్రంగా సోమవారం నిర్వహించారు. అధికారులు ప్రగతి నివేదికను సమర్పించి చదివి విని పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అనంతరం ఎంఈఓ కృష్ణ మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య, సర్పంచులు కోటగిరి పందరి, వంగాల శ్రీశైలం, బక్క రాంప్రసాద్, భాగ్యలక్ష్మీ, కొలనుపాక ఎంపీటీసీ కోఆప్షన్ మెంబర్ గౌస్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాదరి కిషోర్ పరామర్శ


అర్వపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:



అర్వపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కదారి నరేష్ నానమ్మ ఇటీవల మృతి చెందింది. సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మృతు రాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, నాయకులు బొడ్డు రామలింగయ్య, కాపా వెంకటేశ్వర్లు, దావుల లింగయ్య, బైరబోయిన వెంకన్న, మామిడాల రాజలింగం, ఖమ్మంపాటి నరేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జండర్ సమానత్వాన్ని పెంపొందించేది పాఠశాల

నూతనకల్, మార్చి 13, ప్రభాతవార్త:



పాఠశాల నుండే జెండర్ సమానత్వాన్ని విద్యార్థులకు బోధించడం ద్వారా సమాజంలో మార్పు జరుగుతుందని మండల పరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె బాషీద్ అన్నారు. సోమవారం ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జెండర్ పై ప్రాజెక్టు వర్క్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో బాల బాలికలను సహ పాఠ్యాంశాలలో సమానంగా పాల్గొనే విధంగా చూడడం జరుగుతుందని, తరగతి గదిలో విద్యార్థులకు సమానంగా మాట్లాడా అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లి రవి, ఎంవీ ఫౌండేషన్ ఆర్గనైజర్ రాధిక, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్, రమేష్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం: ఎంపీపీ రేణుక

అర్వపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:



గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, సర్పంచ్ జాల నర్సయ్య, ఉపసర్పంచ్ బాసాని గౌరమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు గిలకత్తుల వీరయ్య, వార్డు సభ్యులు గ్రామ పంచాయితీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల నిరసన సమ్మె

వలిగొండ, ప్రభాతవార్త :



గ్రామపంచాయతీలో అనేక రకాలుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు 4 నెలలుగా జీతాలు అందకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏమి చేయాలో తెలియక సోమవారం విధులకు గైర్హాజరు య్యి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ .. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఎంత దుర్గంధం వెదజల్లినా కానీ పనిచేస్తున్నామని, చాలి చాలని వేతనాలకు పనిచేస్తున్నా నెలకు వచ్చి రూ.8,500ల జీతం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని జీతాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే.లింగస్వామి, వీ.నర్సింహ, కే.శ్రీనివాస్, పీ.శ్రీను, ఏ.నర్సింహ, ఎస్.నిర్మల, ఎం.రేణుక, స్వామి, శ్రీరాములు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

ఆత్మకూర్‌ఎస్, మార్చి 13, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మద్దెల ఎల్లయ్యగౌడ్(46) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామంలో రోజు మాదిరిగా కూలీలతో ఉపాధి హామీ పనులు చేయిస్తుండగా ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్యగౌడ్‌కు చాతిలో నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని డీఆర్‌డీఓ ఏపీడీ పెంటయ్య, ఏపీఓ ఈశ్వర్, సందర్శించి సంతాపం తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు.

## లింగమంతుల పడుగలో పాల్గొన్న ఎమ్మెల్యే

తిరుమలగిరి 13 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న లింగమంతుల స్వామి పండుగ మహోత్సవంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సోమవారం పాల్గొని లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎస్.రఘునందన్‌రెడ్డి, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బందా.. దళారుల బందా

**: బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా**

తిరుమలగిరి 13 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమల గిరి మండలాన్ని దళిత బందు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి దళితులు ఆర్థికంగా బలోపేతం కావాలని దళిత బందు ప్రకటిస్తే అది దళారుల బందుగా మారిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయి బాబా అన్నారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులతో కలిసి దళారులు ఇష్టం లేని యూనిట్లను దళారులు అంటగడుతున్నారని 60 నుంచి 70 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్నారు. పేదలకు 10 లక్షలు అంటూ ప్రకటించి 5 నుంచి 6 లక్షలు మాత్రమే లబ్ధిదారులకు అందుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు కుమ్మక్కై దళితులను నిలువున ముంచుతున్నారని ఎమ్మెల్యే తిరుమలగిరిలో నివాసం ఏర్పాటు చేసుకోని తిరుమలగిరిని అవినీతి అడ్డగా మార్చుకున్నారన్నారు. తిరుమలగిరిలో జరిగే భూ దందాలు, వడ్ల కొనుగోలు కుంభ కోణం, దళిత బందులో జరిగే అవినీతికి ఎమ్మెల్యే కిషోర్‌దే ప్రధాన పాత్ర అని ఆయన తెలిపారు. ఇటీవల మరణించిన కందుకూరి కొండయ్య కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్, ఉపాధ్యక్షులు కత్తుల నరేష్, ఎంపిటిసి పద్మ లింగయ్య, అంబటి రమేష్, మధు, లక్ష్మణ్, నాగరాజు, సందీప్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాగారం 13 ప్రభాతవార్త



నాగారం మండలంలోని వర్ధమానుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003, 2004 ఎస్‌సి ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురువులు బోధించిన పాఠ్యాంశాలను చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని తీపి గుర్తులను చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోయిని శోభ లింగమల్లు, ఉపాధ్యాయులు శంభులింగం, శ్రీనివాస్, వినోద్‌కుమార్, యాకయ్య, నయిమొద్దీన్, పూర్ణచందర్, సంధ్య రాణి, సుదర్శన్, సోమన్న, శ్రీను, కిషోర్, యుగందర్, నరేందర్, వెంకన్న, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడి మెటీరియల్ అందజేత

తిరుమలగిరి 13 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సి పాల్టీ పరిధిలోని మాలిపురం పాఠశాలలో 4వ, 5వ తరగతి విద్యార్థులకు మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల ఎంట్రెన్స్ పరీక్షలకు సోమవారం నాడు పోతరాజు సుధీర్ తన సొంత ఖర్చులతో స్టడి మెటీరియల్ అందజేశారు. విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధి రోహించాలన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉపాధ్యాయుల పేర్లు నిల బెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఆనంద్ బాస్కర్, చక్రి, నరేష్, అజయ్, క్రాంతి, మల్లేష్, నవీన్, వెంకన్న, అమరేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనికి యాదగిరిగుట్ట వాసుల వినతి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్‌ను యధావిధిగా కొనసాగించడానికి కృషి చేయాలని కోరుతూ సోమవారం సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు తమ్మినేని వీరభద్రం, సిపిఎం జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాంలకు అన్ని రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల ఐక్య కార్యచరణ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గత 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన బస్టాండ్ ఆధారంగా ఉపాధి పొంది కుటుంబ పోషణ కొనసాగిస్తున్నారని, అట్టి బస్టాండ్ తరలిస్తే ఉపాధి కోల్పోయి వందలాది కుటుంబాలు రోడ్ల పడే పరిస్థితి ఏర్పడుతుందని, అంతేకాకుండా 50 సంవత్సరాలుగా దినదిన అభివృద్ధి చెందిన పట్టణం మళ్లీ నిర్మానుషంగా మారే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. 300 మంది ఆటో కార్మికులు 350 రోజులుగా కొండపైకి ఆటోలను



అనుమతించాలని కోరుతూ రిలే దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని కొండపైకి ఆటోలు అనుమతించడానికి వచ్చే భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు, వసతి సౌకర్యాలు కల్పించడానికి, దేవాలయంలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి రిటైర్డ్ అధికారి ఈవో గీతారెడ్డిని విధుల నుండి తొలగించి దేవాలయ ప్రతిష్టతను పెంపొందించే విధంగా ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను ఈఓగా నియమించడంకై అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి ఉద్యమాలకు తమరు సహకారాలు అందించాలని, పట్టణ బస్టాండ్ యధావిధిగా కొనసాగించడం కోసం తమ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు సింగిల్ విండో వైస్ చైర్మన్ కాటబత్తిని అంజనేయలు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు మంద శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పెరబోయిన మహేందర్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి బొమ్మగని రాజమణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బట్టు సతీష్‌రాజ్, బొజ్జ సంబేష్, గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, సిపిఎం నాయకులు లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి

*నార్కట్‌పల్లి,మార్చి 13 ప్రభాతవార్త*

విద్యార్థులు భవితవ్యత్తులో సన్మార్గంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే వచ్చిన ప్రతి మంచి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని స్ఫూర్తి జూనియర్ కళాశాల ప్రధానాధ్యాపకులు సాగి శైలేంద్ర కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని కళాశాల ఆవరణలో రెండవ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశ వేడుకను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.కేవలం క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన విద్యార్థులను ఉద్దేశ్యించి మాట్లాడారు.ఎలాంటి బెరుకుతనంలేకుండా పరీక్షలను వ్రాసి మంచి మార్కులతో ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులను తెచ్చుకోవాలని ఆయన అన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.కార్యక్రమంలో కళాశాల వ్యవహర్త ముద్దం నర్సింహ్మా, డైరెక్టర్లు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, కొప్పు నాగరాజు, ముద్రబోయిన




మల్లేష్, కావటి సత్తయ్య, తరాల శ్రీశైలం, అధ్యాపకులు బ్రహ్మాచారి, అలివేలు, సైదులు, శశిధర్, ప్రకాశ్, శబరినాథ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి ఉత్సవాలు

*నార్కట్‌పల్లి,మార్చి 13 ప్రభాతవార్త*

తెలంగాణ తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 583వ జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర కుమ్మరసంఘం నార్కట్‌పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కుమ్మర సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర కార్యరద్శి రాధారపు భిక్షపతి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి మొల్ల సాహిత్యం గురించి ఆమె ఆదర్శ భావాల గురించి వివరించారు.మహోన్నత వ్యక్తిత్వం మరియు ఉన్నత భావాలు కలిగిన స్త్రీమూర్తి అని కొనియాడారు.కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నిమ్మనగోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి రాధారపు రమేశ్, గౌరవ అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య, పట్టణ శాఖ అధ్యక్షుడు రాధారపు యాదగిరి,ప్ర.కార్యదర్శి మాసంపల్లి సైదులు, సంఘం నాయకులు రాధారపు



గోపాల్, భిక్షం, మల్లేశం, రాజవరపు శ్రీహరి, నరుకుడుబిందెల నర్సింహ్మా, మాసంపల్లి సురేందర్,మిడిదొడ్డి రాజు,పెనిమల్ల ఆంజనేయులు,మాసంపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

*నార్కట్‌పల్లి, మార్చి 13 ప్రభాతవార్త*



భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో భారత జాగృతి నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ డా॥టి.జి.లింగం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, ఆశావర్కర్లు,సోమనబోయిన పరమేశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## కొనసాగుతున్న నిత్యజాతీయ గీతాలాపన

*నార్కట్‌పల్లి,మార్చి 13 ప్రభాతవార్త*

స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలలో భాగంగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో జనగణమన ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి సహకారంతో ప్రారంభమయిన నిత్యజాతీయ గీతాలాపన కార్యక్రమం 210 రోజులుగా దిగ్విజయంగా కొనసాగుతుంది. నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్,బొబ్బలి దేవేందర్, పాల్వాయి భాస్కర్ రావు, కన్నెబోయిన నర్సింహ్మా, పసునూరి చంద్రశేఖర్, రాధారపు రమేశ్, జనగణమన ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మంటి స్సోరీ స్కూల్‌పై చర్య తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలోని మాంటిస్సోరి స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ పేరెంట్స్‌ను విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఆర్థికంగా నష్టపరుస్తున్నారని వివరిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో పేరెంట్స్ ఫిర్యాదు చేశారు. అధిక ఫీజులు వసూళ్లు కనీస వసతులు లేకపోవడం, పేరెంట్స్‌ను బెదిరించడం, బదనాం చేయడంతోపాటు విద్యార్థులకు అవసరమైన విద్యను అందించకపోవడం ధనార్జన ధ్యేయంగా యాజమాన్యం పనిచేస్తూ ఫేక్ పేరెంట్స్ కమిటీని అడ్డం పెట్టుకుని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని వెంటనే స్పందించాలని కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.

## పావురాల ఎల్లమ్మ దర్శనం చేసుకున్న అంజయ్య స్వామి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

మహారాష్ట్ర నాందేడ్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఎనిమిదవ శక్తిపీఠం ఏకవీర దేవిగా పిలువబడుతున్న మావురాల ఎల్లమ్మ తల్లిని కాచారం ఆలయ అర్చక స్వాములు అంజయ్య స్వామి సోమవారం దర్శించుకుని పవిత్ర పెన్నా గోదావరి నది జలాలతో 14వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం కైలాసపుర శ్రీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి దేవస్థానంలో పెన్నా గోదావరి జలాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. మావురాల ఎల్లమ్మ తల్లి ప్రసాద పంపిణీ కార్యక్రమానికి హాజరై భక్తులకు అన్నదానం జరుగుతుందని తెలిపారు. భక్తులందరూ సమయానికి హాజరై అమ్మవారి పూజా కైంకర్యాలలో పాల్గొని ఆశీస్సులు పొందాలన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవాలు

*నార్కట్‌పల్లి, మార్చి 13 ప్రభాతవార్త*

మండలంలోని నైబాయి గ్రామంలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 16 నుండి 18 వరకు నూతన ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవాలను నిర్వహించనున్నట్లు హనుమాన్ భక్త బృందం ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమాలలో బాగంగా శనివారం ఆలయంలో నవగ్రహ, గణపతి, ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవాలలో భక్తుల సహకారంతో అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అర్చకులు గుండెపూడి జానకిరామ శర్మ చేతుల మీదుగా జరుపబడే ప్రతిష్ఠా మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటి సభ్యులు కోరారు.

## కార్యనిర్వహణాధికారిని పరామర్శించిన మనోజ్

*నార్కట్‌పల్లి,మార్చి 13 ప్రభాతవార్త*



చెర్వుగట్టు దేవాలయ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ కుమార్ కుమారుడు సిరికొండ అర్జున్ రానా (18 నెలలు) మూడు రోజుల క్రితం తమ స్వంత గ్రామం నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామంలో ఆడుకుంటూ ఇంటి సమీపంలోని చిన్న కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందగా విషయం తెలుసుకున్న నార్కట్‌పల్లి చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ , జిల్లా బిఆర్ఎస్ నాయకులు మేడి శంకర్‌లు ఆయనను పరామర్శించి కుమారుని మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు.పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, దండు శంకర్, బోయపల్లి సాయికుమార్ ,దేవాలయ సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, నర్సింహ్మారెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, తదితరులు ఉన్నారు.

## దళిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

*నార్కట్‌పల్లి,మార్చి 13 ప్రభాతవార్త*

సాగునీటి కొరతతో వరి చేను ఎండిపోయి నష్ట పోయిన చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన దళిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని అక్కెనపల్లి మాజి ఎంపిటిసి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ కొమ్ము యాదయ్య ఒక పత్రికా ప్రకటనలో అధికారులను కోరారు.

# శివనామస్మరణతో అగ్నిగుండాలు దాటిన శ్రీరామలింగేశ్వర స్వామి

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వర స్వామి అగ్నిగుండాల కార్యక్రమం సోమవారం తెల్లవారుజామున భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్స వాలల్లో భాగంగా ఎర్రని నిప్పు కణాల మధ్య అగ్నిగుండాలు దాటడం ఆనవాయితీ అందులో భాగంగా సోమవారం తెల్లవారుజామున సూర్యుడు ఉదయించే సమయంలో ఎర్రని నిప్పు కణాలను తయారు చేసి అగ్ని గుండాలు శివపార్వతులను పల్లకిలో ఊరేగించుకుంటూ వచ్చి భక్తులతో దాటుతారు. అగ్నిగుండాలు దాటిన వారికి కోరిన కోరికలు నేరవేరుతాయని, సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని,






వ్యాధులు ఉన్న వారికి నయమవుతాయని, పెండ్లి కాని వధువరులకు వివాహం జరుగుతుందని నమ్మకంతో భక్తులు ప్రజలు అగ్నిగుండాలను దాటుతారు. అత్యంత ఉత్కంఠగా జరిగే నిప్పు కణాలను తొక్కే కార్యక్రమాన్ని మోత్కూరు ప్రాంత ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు కూడా వచ్చి తిలకిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు కంచెర్ల రామకృష్ణారెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ మేఘారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోరిపెళ్ళి సంతోష్‌రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, కుమారస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని క్రిష్ణయ్య, ఉయ్యాల అంజయ్య, బీసు యాదగిరి, మొరిగాల వెంకన్న, మొరిగాల శ్రీను, రాజయ్య, లోడ యాదయ్య, బీసు యాదగిరి, తోట్ల యాదగిరి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష పేపర్ లీకేజీ చేసిన వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

మోత్కూరు, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)లో టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్ష పేపర్ లీకేజీ చేసిన వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులో పాత్రికేయులతో మాట్లాడుతూ .. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయగానే లక్షలాది మంది నిరుద్యోగులు ధరఖాస్తులు చేసుకుంటున్నారని, ఈ క్రమంలో ఈ నెల 12 (ఆదివారం) టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్షకు ముందే ఈ పరీక్ష పత్రం లీకేజీ కావడం, ఈ పరీక్షను ప్రభుత్వం వాయిదా వేయడం చాలామంది పరీక్ష ప్రిపేర్ అభ్యర్థులకు న్యాయం జరగలేదని అన్నారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా గతంలో నిర్వహించిన పరీక్షలకు ఏమైనా గతంలో గుట్టుచప్పుడు కాకుండా ప్రశ్న పత్రాలు లీకేజీ ఏమైనా జరిగాయని పలువురు నిరుద్యోగులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, వాటిపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిజనిజాలు వెల్లడించాలన్నారు. భవిష్యత్తులో టీఎస్‌పీఎస్సీ ద్వారా ప్రతి పరీక్షను పాదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్ట్ తండ్రి మృతదేహానికి నివాళులర్పించిన పలువురు నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ప్రజాపక్షం రిపోర్టర్ తండ్రి కొలనుపాక రాములు అనారోగ్యంతో మరణించడంతో సోమవారం ఆయన మృతదేహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ యువ నాయకుడు గట్టు తేజస్వి, నిఖిల్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య, సర్పంచ్ నాగారం మహేందర్, పడాల శ్రీనివాస్ అడ్వకేట్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శివరాములు, జర్నలిస్టులు పెండెం రవి, జీవిలికలపల్లి ఆంజనేయులు, పత్తిపాటి రమణకర్, దుగ్యాల రవికుమార్, కొండం నాగరాజు, గడిపే ఇంద్రయ్య, ముత్యరాజుపల్లి చంద్రం, జీవిలికలపల్లి మహేష్, శ్రీనివాస్, కృష్ణ, ఆరే నరసింహులు, కర్రె రాజకుమార్ గౌడ్, ఎండి. చాంద్‌పాషా, పల్లె నరేష్, పులిగిల్ల స్వామి, ఆదిమూలం సురేష్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడిగా ఇంజమూరి లక్ష్మణ్

వలిగొండ, ప్రభాతవార్త :



వైఎస్సార్ తెలంగాణ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులుగా వేములకొండ గ్రామానికి చెందిన ఇంజమూరి లక్ష్మణ్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అతహర్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ .. వలిగొండ మండలంలోని ప్రతి గ్రామంలో తిరిగి వైఎస్సార్ అభిమానులను ఐక్యం చేసి అన్ని గ్రామాలలో కమిటీలు నియమించి పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడి పదవి ఇచ్చినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ములుగు రాములు, రమేష్, సాయి నివాస్, రాకేష్, వాహెద్, నేహల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

బొమ్మలరామారం, ప్రభాతవార్త :

బొమ్మలరామరం మండల కేంద్రంలో కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు బోనం కూర మల్లేష్ ఆధ్వర్యంలో వకయిత్రి ఆకునూరి మొల్ల మాంబ జయంతి వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ గుదబాల నర్సయ్యలు ముఖ్యఅతిధిగా పాల్గొని మాటా డారు. ఈ సందర్భంగా కుమ్మర శాలివాహన నాయకులు పలువురు మాట్లాడుతూ .. 16వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయాల కాలంలో తొలి తెలుగు కవయిత్రిగా మొల్లమాంబ గుర్తింపు పొందిందన్నారు. వాల్మీకి రచించినటువంటి రామాయణాన్ని తెలుగులో కేవలం 5 రోజులలో అనువధించినటువంటి మహాప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఆమె అనువధించిన రామాయణం సరళమైన శైలిలో రమణీయంగా ఉందని



అన్నారు. ఈ రోజుల్లో ఉన్నత వర్గాల వారే అన్ని కంటిలో ముందు ఉండేవారని, అలాంటి రోజుల్లో అందరికి ఎదిరించి అణగారిన కులాల కోసం ఎంతో సాహసం చేసిందన్నారు. మహిళలు మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్ళాలని ఈ సందర్భంగా వారు సూచించారు. కుమ్మరి కులస్తులకు చట్టసభలో అవకాశం కల్పించాలని ఎంపీపీ, జడ్పీటీసీలు, ఎమ్మెల్యే సహకారాలతో కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళే విధంగా సహ కరించాలని ఎంపీపీ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం బొమ్మల రామరం గ్రామ శాఖ అధ్యక్షులు బేతాళ లక్ష్మయ్య, బొమ్మల రామారం ఉప సర్పంచ్ జూపల్లి భరత్, టిఆర్ఎస్ మండల సెక్రటరి జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి, నాయకులు మైలారం రామకృష్ణ, కట్ట శ్రీకాంత్, బేతాళ శ్రీనివాసులు, రామకృష్ణ, బేతాళ పాండు, బేతాళ రాములు, దొమ్మాట శంకర్, బేతాళ పోశెట్టి, బేతాళ వీరస్వామి, బేతాళ సత్యనారాయణగణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలి

వలిగొండ, ప్రభాతవార్త :




మండలంలోని వివిధ గ్రామాల గుండా వెళ్తున్న ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి అలైన్మెంట్ మార్చాలని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వర్కటపల్లిలో ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి భూసర్వేకు వెళ్ళిన రెవెన్యూ అధికారులను రైతులతో కలిసి ఆయన అడ్డుకుని మాట్లాడుతూ .. ప్రభుత్వ అధికారులు భూ సర్వేను రైతులకు నోటీసులు జారీ చేయలేదని, రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేయడం విడ్డూరంగా ఉందని, బడా భూస్వాములను రక్షించడానికి రెండవసారి అలైన్మెంట్ మార్చాలని, రెండవసారి మారిన అలైన్మెంట్ ద్వారా చిన్న, సన్నకారు రైతులు ఉన్న కొంత భూమిని కోల్పోతున్నారని, వ్యవసాయం పైన ఆధారపడి జీవిస్తున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతులకు భూములకు బదులు భూమి ఇవ్వాలని, లేని పక్షంలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వర్కటపెళ్ళిలో అనారోగ్యంతో బాధపడుతున్న మీసాల పరమేష్‌ను పరామర్శించారు. సంఘంలో అనారోగ్యంతో బాధపడుతున్న మంద నర్సింహను పరామర్శించిన వారి కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగెళ్ళి సుధాకర్, కొప్పుల యాదిరెడ్డి, కనతాల అశోక్‌రెడ్డి, లింగస్వామి, తానీషా, నాగెల్లి సత్యనారాయణ, వెంకటయ్య, ధనమ్మ, కమలమ్మ, పద్మా, కృష్ణ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## పడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కొసరబోయిన రాజమ్మ కుమారుడు కొసరబోయిన కృష్ణకు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోట విజయ్ 7వ వార్డు సభ్యులు, సోమ్మెల కరుణాకర్ 5వ వారుడన సభ్యులు, నాయకులు ఆవుల పర్వతాలు, బోయిని సంతోష్, బాంద్రా శేఖర్, కోట పవన్, బోయిని కిరణ్, కొసరాబోయిన మధు, కోట వంశీ, గద్దమీద రాజు, కొసరాబోయిన బాలకృష్ణ, కొసరాబోయిన సత్తయ్య, కొసరాబోయిన బాలయ్య, కొసరాబోయిన వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ చేయూత

గుండాల ప్రభాతవార్త:

అంబాల గ్రామంలో మృతుడు వల్లందాస్ నరసయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున రూ.5వేలు ఆర్థిక సహాయం గ్రామ శాఖ అధ్యక్షులు మజ్జిగ నవీన్ సాయి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాస బాసి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మజ్జిగ రాములు, ఇంత నరసయ్య, పులిగిల్ల మహేష్, రాంపాక సుదర్శన్, తీగల చంద్రయ్య, జిల్లా నరసింహ, మజ్జిగ నవీన్, చింత మధు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటేనే గుర్తింపు

## జడ్పీ చైర్మన్ బండా, ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, మార్చి 13 ప్రభాతవార్త*

నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించిన వారిగే ప్రజల్లో గుర్తింపు తప్పకుండా ఉంటుందని నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పిఆర్ఆర్‌లో జరిగిన జడ్పీటిసి తరాల బలరామ్ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ





ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలను తీర్చాలని అప్పుడే ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించిన వారికి ఎల్లావేళల తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జడ్పీటిసి బలరామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జడ్పీటిసి బలరామ్‌ను శాలువ, పూలమాలతో సత్కరించి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, వివిధవర్గాలు జడ్పీటిసికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, పాలడుగు హరికృష్ణ, గుర్రం సైదులు, బీరెల్లి ప్రసాద్, షేక్ జానిపాష, ఏడ్ల పురుషోత్తంరెడ్డి, పెద్ది బాలనర్సింహగౌడ్, చెరుకు నర్సింహ, గాదగోని మురళి, అంతటి శ్రీనివాస్, ఎర్రమాద నర్సి రెడ్డి పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ డిండి విద్యార్థిని ప్రతిభ

*డిండి, మార్చి 13 ప్రభాతవార్త*



18వ నేషనల్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2023 పోటీల్లో మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ప్రతిభ కనబర్చింది. కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి జిల్లా కేంద్రంలోని ఎంజీ స్టేడియంలో ఈనెల 10నుంచి 12వ తేదీ వరకు జరిగిన పోటీల్లో పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఆవుట చెన్నయ్య-ఎల్లమ్మ దంపతులు కుమార్తె ఆవుట అఖిల నేషనల్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-18 (బాలికల విభాగం) పోటీల్లో పాల్గొని శనివారం జరిగిన 1500మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెండల్ సాధించింది. దీంతో అఖిల తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు హర్షం వ్యక్తంచేశారు. అఖిల తల్లిదండ్రులు కూలీ పను లు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అఖిల ప్రస్తుతం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదువుతోంది. ఈసందర్భంగా ఆర్సీఓ అరుణకుమారి, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, కోచ్ పరుశురాం, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు.

# ఘనంగా ఆల్ఇండియా సమతాసైనిక్ దళ్

*డిండి, మార్చి 13 ప్రభాతవార్త*

డిండి మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఆల్ ఇండియా సమత సైనిక్ దల్ 96వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ అవార్డు గ్రహీత రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న హాజరుకాగా, జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి జెండా ఆవిష్కరించారు. సభాధ్యక్షులు మండల అధ్యక్షులు పాతుకుల మల్లేష్ డాక్టర్ భీమ్‌రావురాంజీ అంబేద్కర్ గారికి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సలహాదారులు రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బరపటి వెంకటయ్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన సంఘాన్ని జిల్లాలో మొట్టమొదట



సారిగా డిండి మండలంలో జెండా ఆవిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 మార్చి 13న సంఘాన్ని స్థాపించడం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా యువకులు సంఘంలో చేరి సంఘ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో ఎర్రం, కె.గౌరారం సర్పంచులు, జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్, జిల్లా కోశాధికారి అంబికా శీను, జిల్లా నాయకులు మేడి సైదులు ఆడెపు సతీష్, దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అందుగుల లక్ష్మి నారాయణ, కోశాధికారి పెరుమల అనిల్ కుమార్, సిహెచ్ గోపాల్, ఏకుల అంబేద్కర్, కార్యదర్శి పేర్ల యాదగిరి డిండి మండల ఉపా ధ్యక్షుడు అవుట మల్లేష్, కామేపల్లి హుస్సేన్, బరప్పటి శ్రీరాజ్ బిఎస్పి నాయకులు గోనబోయినపల్లి కామేపల్లి అంజి, ఒగ్గు అర్జున్, నాగరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయం ముందు

## గ్రామపంచాయతి కార్మికుల ధర్నా

*నాగారం 13 ప్రభాతవార్త*



కామారెడ్డి జిల్లా బిబిపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతి సిబ్బంది కొంగరి బాబు గ్రామపంచాయతి కార్యాలయంలో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నందుకు నిరసనగా సోమవారం నాగారం మండల గ్రామపంచాయతి కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ ఎం.డి.అక్తర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందంర్భంగా గ్రామపంచాయతి కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు కుశలవచారి మాట్లాడుతూ పంచాయతి కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో మనస్తాపానికి గురై బాబు ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. ప్రభుత్వం ఇకనైన పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల జీతాలను విడుదల చేసి గ్రామపంచాయతి సిబ్బందికి 10 లక్షల ప్రమాద భీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతి సిబ్బంది వేతనాలను 16 వేలకు పెంచాలని చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగచారి, మైనర్ వీరచారి, సతీష్, మల్లయ్య, నాగయ్య, అశోక్, రమేష్, పరుశరాం, వెంకన్న, సరిత, సోమక్క, మారమ్మ, ముత్తయ్య, వీరన్న, సోమయ్య, అంజయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుడి మృతి

*కట్టంగూర్, మార్చి 13 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ముత్యాలమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ అందించిన వివరాల ప్రకారం దుగినెవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తూర్పుబావిగూడెంనకు చెందిన మండల అంజయ్య(65) గీత వృత్తిని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం చెట్లు గీసేందుకు జాతీయ రహదారిపై రోడ్డు దాడుటుండగా గుర్తు తెలియని ఆర్టీసి బస్సు అతివేగంగా ఢీకొట్టగా అంజయ్య తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అక్కడేవున్న పిఎసిఎస్ డైరెక్టర్ కట్టా జానకిరెడ్డి తక్షణమే 108కు సమాచారమంచింది నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి



తీవ్రంగా మారడంతో హైద్రాబాద్‌కు తరలిస్తుండగా చిట్యాల మార్గమధ్యంలోకి వెళ్లేసరికి మృతిచెందినట్లు తెలిపారు. ఈమేరకు మృతుని కుమారుడు మండల లింగస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

# చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

*డిండి,మార్చి 13 ప్రభాతవార్త*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లిలో స్థానిక స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖమంత్రిగా పావని, కలెక్టర్‌గా శ్రావణి, జడ్‌పి చైర్మన్‌గా రాఘవి, డి ఇఓగా అజయ్, హెడ్‌మాస్టర్‌గా ఆనంద్ వ్యవహరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, సర్పంచి సుధామణి వెంకటరెడ్డి, గ్రామ ఎద్దలు జంగారెడ్డి, కృష్ణా ఒడ్డి, ఉపాధ్యాయులు తిరుపతయ్య, జయ రాజు, సృజన, వేణు, ప్రభావతి, ధనమ్మ, లాల్ సింగ్, రాహూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపూరిలో బి.ఎన్.రెడ్డి విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

*తిరుమలగిరి 13 ప్రభాతవార్త*

ఈ నెల 15న ఎర్రజెండా ముద్దు బిడ్డ తెలంగాణ సాయుధ పోరాట వీరుడు బీంరెడ్డి నర్సింహ్మారెడ్డి విగ్రహాన్ని ఏపూరి చౌరస్తా దాచారం గ్రామంలో ఏర్పాటు మరియు మహా సభను జయప్రదం చేయాలని సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బి.ఎన్.రెడ్డి సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న గ్రామాలలో బి.ఎన్.రెడ్డి శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ కందుకూరి సోమయ్య, భవన నిర్మాణ సంఘం నాయకులు కడెం మల్లయ్య, పేరాల యాదగిరి, పత్తెపురం యాదగిరి, సిపిఎం మండల కన్వీనర్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

## నేటి నుండి 20 వరకు బ్రహ్మోత్సవాలు

*చిట్యాల రూరల్, మార్చి 13 ప్రభాతవార్త*

శ్రీరాముడు ప్రతిష్ఠించిన లింగమే శ్రీ రామలింగేశ్వర స్వామిగా విరాజిల్లుతూ ఒకటిగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి శ్రీ రామలింగేశ్వరస్వామి గుట్ట గ్రామ శివారులోని శ్రీ రామలింగేశ్వర సా ్వమి వారి వార్ి ్షక బ్రహ్మోత్సవాలకు గుట్ట సుందరంగా ముస్తాబైంది. ఈ ఉత్సవాలు నేటి నుండి ఆరు రోజుల పాటు కొనసాగనున్నాయి.

### విశిష్టత ఎంతో...

శైవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది రాంపల్లి. ఈ రాంపల్లి గ్రామాన్నే నేడు గుండ్రాంపల్లిగా పిలుసు ్తన్నారు. రాముడు ప్రతిష్ఠించిన లింగములు కనుక రామలింగేశ్వరస్వామిగా పిలవబడుతున్నది. త్రేతాయుగంలో లంకలో ఉన్న సీతమ్మను తీసుకురావడానికి రాముడు రావణునితో జరిగిన యుద్ధంలో రావణాసురుడ అవసాన దశలో రాముని పిలుచుకుని రామా నేను పరమశివ భక్తునిగా, నా దైవానికి కోటిలింగాలు ప్రతిష్టాస్తానని మొక్కుకున్నాను. నీవు యుద్ధంలో జయించినావు కనుక నా కోరిక పూర్తి చేయాలని కోరుతూ నేలపై వాలిపోయాడు. అలా రావణుని కోరిక రాముడు స్వయంగా రాంపల్లి గ్రామాని ఇన సందర్శించి భారీ నంది విగ్రహాన్ని దివ్యముహూర్తాన పంచలింగాలను ప్రతిష్టించాడని ఈ విధంగా ప్రాశస్త్యం పొందినదే రాంపల్లి అని ప్రజల నమ్మకం. ఈ గుట్ట కింది భాగంగా కోనేరు, కుడి పక్కన శివాలనేటి నుండి శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు యం, వెనుక భాగంలో పంచలింగాలు, కుడి పక్కనర రేణుకాదేవి పుట్ట రూపంలో దర్శనమిస్తుంది. పంచలింగాల దర్శనానికి గుట్ట కింద ఉన్న కోనేరులో స్నానం చేసి నందీశ్వరుడుని దర్శించుకుని గుట్టపైకి వెళ్లాలంటే సుమారు 200 మెట్లు



ఎక్కాల్సి ఉంటుంది. రాతితో నిర్మితమైనది. అలా ఈ గుట్టపై శివుని ఆలయం కూడా ప్రాకారాల దగ్గర నుండి గర్భ గృహంలో పైకప్పు నిర్మాణాల కొరకు రాతిని వినియోగించడం ఆనాటి కాకతీయుల శిల్పకళా నైపుణ్యానికి ఈ ఆలయం ఇప్పటికీ ఆదర్శమే.

### శ్రీ రామలింగేశ్వర సా ్వమి గుట్ట వద్ద జాతర...

కాకతీయ రాజు ప్రతాపరుద్రుని కాలంలో శివాలయాలు నిర్మించినట్లు శిలాశాసనం బట్టి తెలుస్తుంది. క్రీ.శ 1316లో గుట్టపైన శివుని గుడి ఎంతో అద్భుతంగా నిర్మించడం జరిగింది. ప్రతాపరుద్రని భార్య ముప్ప మహాదేవి క్రీ.శ 1317లో జాతర ప్రారంభించినట్లు చారిత్రక ఆధారం ఉంది. అప్పటి నుండి శ్రీ రామలింగేశ్వరస్వామి భక్తులు కోరికలు తీర్చి నిత్యపూజలు అందుకుంటున్నాడు. 1950 నుండి ప్రతి యేటా శివరాత్రి పర్వదినం సందర్భంగదా గుండ్రాంపల్లి గ్రామం నుండి దేవతామూర్తులను గుట్టపైకి తీసుకొని వెళ్లి నెల రోజులకు వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుపుతారు. జిల్లా నలుమూలల నుండి అశేష భక్త జనం ఈ ఉత్సవాలకు తరలివస్తారు. కోరిన కోరికలు తీర్చే రామలింగేశ్వరస్వామి భక్తుల పాలిట ఇలవేల్పుగా విరాజిల్లుతున్నాడు. పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, కుంకుమార్చన, ఆకుపూజలు, ప్రతి పూజ నేత్రపర్వంగా, తెల్లవారుజామున అగ్నిగుండాలు, రథోత్సవ కార్యక్రమల్లో భక్తులు అత్యంత నిష్టతో పాల్గొంటారు. అగ్నిగుండంలో నిప్పుకణికలపై నడిచి భక్తిని చాటుకుంటారు. భక్త జనసందోహంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడుతుంది. ఆనవాయితీగా ఇప్పటికీ రైతులు ఎడ్లకు, వాహనాలకు పూజలు చేసి ఫలహార బండ్లతో గుట్ట వద్దకు జరిగే జాతరకు ఊరేగింపుగా వెళు ్తంటారు. ముస్లిం సోదరులు కూడా అక్కడ ఉన్న దర్గాకు గంధం సమర్పించడం జరుగుతుంది.



### కార్యక్రమాలు ఇలా...

నేడు మంగళవారం రోజు ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, స్వస్తివాచనం, అఖండ దేవస్థాపం, సాయంత్రం గంధోత్సవం, 15న స్వామి వారికి అభిషేకం, అంకురార్పణ, ధ్వజారోహణం, 16న ఉదయం రుద్రహోమం, భక్తాంజనేయస్వామికి అభిషేకం, కలశస్థాపన, అంకురార్పన, రుద్రాభిషేకం, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన, 17న సాయంత్ర పలహారపు బండ్లు, దీపారాధన, రాత్రికి రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు, రాత్రి 11 గంటలకు అగ్ని గుండాలు, కుంభాభిషేకం, పెద్ద రథోత్సవం, 18న పార్వతి అమ్మవారికి కుంకుమార్చనలు, దైవదర్శనాలు, 19న రాత్రి 11 గంటలకు చక్ర రథోత్సవం, 20న తెల్లవారుజామున శ్రీ రామలింగేశ్వరస్వామి గుట్ట వద్ద నుండి పార్వతీ పరమేశ్వరులు గ్రామంలోని గర్భగుడికి ప్రవేశంతో బ్రహ్మోత్సవాల ముగింపు ఉంటుంది. గుట్ట వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## మొల్లమాంబ రచనలు భావితరాలకు అందించాలి

*చిట్యాల రూరల్, మార్చి 13 ప్రభాతవార్త*



కవయిత్రి మొల్లమాంబ రచనలను భావితరాలకు అందించాలని కుమ్మరి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆరూరి శ్రీశైలం ప్రజాప్రతి అన్నారు. తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను సోమవారం మండలం లోని వెలిమినేడు గ్రామంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లాడుతూ కవయిత్రి మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణం ప్రపంచ ప్రసిద్ధిగాంచిందన్నారు. మొల్ల రామాయణాన్ని ప్రతి ఒక్కరు చదవాలన్నారు. సాహిత్య అభివృద్ధికి మొల్లమాంబ చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఆరూరి నర్సింహ, రమేష్, జంగయ్య, గోపాల్, శ్రీను, నర్సింహ, భిక్షం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

*చిట్యాల రూరల్, మార్చి 13 ప్రభాతవార్త*



మండలంలోని సుంకెనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉరుమడ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాభోదన చేశారు. పలువురు విద్యార్థులు అధికారులు, అనధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు దేవపాల, చంద్రయ్య, ఉపాధ్యాయులు శాంతకుమారి, శ్రావణి, రాధిక, స్వామి, లతీఫ్, నాగయ్య, నజీరున్నీసా, కృష్ణ, మహేశ్వరి పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*చిట్యాల, మార్చి 13 ప్రభాతవార్త*



స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాభోదన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యా కమవిటీ చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు సమకూరుస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్‌కు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొల్లమాంబకు ఘన నివాళులు

*చిట్యాల, మార్చి 13 ప్రభాతవార్త*



తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అరి ్పంచారు. సోమవారం కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ జయంతి వేడుకలలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు సిలివేరు మౌనిక శేఖర్, కోనేటి కృష్ణ, బెల్లి సత ్తయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్యయాదవ్, కుమ్మరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం, బొడ్డుపల్లి సైదులు, కంభంపాటి నరసింహ, ఆరూరి శ్రీను, సత్తయ్య, చంద్రశేఖర్, శ్రీరాములు, భిక్షం, రాదారపు వెంకన్న, గిరి, రేణుక, మిడిదొడ్డి రాజు, బొడ్డుపల్లి లింగయ్య, మల్లేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## లింగమ్మ మృతి పార్టీకి తీరనిలోటు

*చిట్యాల, మార్చి 13 ప్రభాతవార్త*



సిపిఎం సానుభూతిపరురాలు, మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన చొప్పరి లింగమ్మ మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్. అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. పార్టీ అభివృద్ధికి ఆమె చేసిన పనులను గుర్తు చేసుకున్నారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిపిఎ మండల నాయ కులు బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, చొప్పరి సంధ్యారాణి, అర్జున్, బొబ్బిలి వెంకట రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వంగూరి శంకరయ్య, చొప్పరి శంకరయ్యలు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*చిట్యాల, మార్చి 13 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని 3వ వార్డుకు చెందిన రొక్కం కృష్ణారెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, వరకాంతం నరేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, సామ వెంకట్‌రెడ్డి, ఎలిమినేటి రవీందర్‌రెడ్డి, తుమ్మల శివ, సామా రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## చొప్పరి లింగమ్మకు నివాళులు

*చిట్యాల, మార్చి 13 ప్రభాతవార్త*

చిట్యాల మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన చొప్పరి లింగమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు లింగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్, నివాళులర్పించి లింగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రావుల వెంకన్న, అమరోజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం

*కోదాడ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త*

దేశానికి స్వాతంత్ర ్యం వచ్చి నేటికి 75 ఏళ్లు గడుస్తున్నా పేదరిక నిర్మూలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఎంఎస్ కళాశాల ఆవరణలో భారతీయ కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యత కేంద్దరం పట్టణ కార్యదర్శి బాలాజినాయక్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీలలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరుగు గ్రామీణ పేదల సంఘం ఆరవ రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో పార్టీలు పేదల కొరకు అనేక వాగ్దానాలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన అనంతరం వారిని పట్టించుకోకుండా గత అనేక ఏళ్లుగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి సుంకర రమేష్‌బాబు దేశంలో ప్రజలందరికీ సమాన ఉచిత విద్య, వైద్యం, అందించడం ప్రభుత్వాల భాద్యత అని, వాటిని పట్టించుకోకుండా ఏవో నాలుగు సంక్షేమ



పథకాల పేర్లు చెబుతూ పేదలను దశాబ్ద కాలంగా మోసం చేస్తున్నాయన్నారు. కోదాడ డివిజన్ కార్యదర్శి బాణోతు బాలాజినాయక్, జలంధర్, నాగరాజు, కిరణ్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల మహాసభను జయప్రదం చేయాలి

*అనంతగిరి, మార్చి 13 ప్రభాతవార్త*

ఈ నెల 17వ తేదీన మండల పరిధిలోని గోండ్రియాలలో నిర్వహించే బిఆర్ఎస్ మండల మహాసభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ మండల మహాసభ సమావేశానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి సుమారు 150 మంది కార్యకర్తలు హాజరయ్యేలా పార్టీ భాద్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, మండల పార్టీ సమన్వయ సమితి సభ్యులు బుర్ర పుల్లారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావు, నాయకులు మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌ల



ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, మాగి యాకోబు, లింగా రాజేశ్వర్‌రెడ్డి, బాణోతు శరణ్‌నాయక్, గుగులోతు శ్రీనివాస్, లక్ష్మాల వెంకటప్పయ్య తదితరులు పాల్గొనా న్నరు.

# బిఆర్ఎస్ హయాంలోనే ఆలయాలకు పునర్వైభవం

*అనంతగిరి, మార్చి 13 ప్రభాతవార్త*

టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆలయాలకు పునరై ్వభవం వచ్చిందని, రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ వారి వారి మత ఆచారాలకు అనుగుణంగా ప్రభుత్వమే పండుగులను నిర్వహించిన ఘనత దేశంలోని కెసిఆర్ ప్రభుత్వానిది మాత్రమేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని కొత్త గోల్‌తండాలో కన్నుల పండుగగా బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు దేవత విగ్రహ ప్రతిష్టా మహోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమె ్మల్యే మల్లయ్యయాదవ్ దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టా మహోత్స వం అనేది ్గరామ దేవతలకు ప్రతినిధి అన్నారు. ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణంపై ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తమ తమ మత ఆచారాలకు అనుగుణంగా దైవచింతనను కలిగి ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత



చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, సర్పంచ్ బుజ్జి శ్రీనివాస్, ఉపసర్పంచ్ జ్యోతి రవినాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, గ్రామశాఖ అధ్యక్షుడు శంకర్, బాలాజినాయక్, దుర్గాప్రసాద్, భీకు నాయక్, బాబూనాయక్, వేణు, చరణ్‌నాయక్ పాల్గొన్నారు.

## పంప్ ఆపరేటర్ బాబు మృతికి సంతాపం


*అనంతగిరి, మార్చి 13 ప్రభాతవార్త*



కామారెడ్డి జిల్లా బీబీపేట గ్రామపంచాయితీలో వట్టి పంప్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బాబు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం పట్ల మండలంలోని అమీనాబాద్ గ్రామపంచాయితీ కార్మికులు సోమవారం సంతాపం తెలిపారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ నాలుగు నెలల నుండి జీతాలు రాక ఇబ్బందులు పడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతూ మానసిక ఒత్తిడికి లోనై గ్రామపంచాయితీ ఆవరణలో ఉరివేసుకుని మృతి చెందడం భాదాకరమన్నారు. బాబు మృతి పట్ల గ్రామపంచాయితీ సిబ్బంది నిరసన వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ సిబ్బంది యూనియన్ అధ్యక్షుడు ఇరుగు సత్యనారాయణ, బెక్కం రామచందర్‌రావు, బియ్యాల పద్మ, దేవపంగ భిక్షం, మీసాల రమాదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘం అధ్వర్యంలోన సన్మాన కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:*



హాలియా మార్కెట్ వైస్ చైర్మన్ అడెపు రామలింగయ్యను, డైరెక్టర్ సురభి రాంబాబలను దళిత సంఘం నాయకులు హాలియా బీఅర్ఎస్ పార్టీ కార్యాయలంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి మొగులయ్య అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రమాలింగయ్యను, రాంబాబును శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఅర్ఎస్ నాయకులు కోరేపాక రామయ్య, దుబ్బ డేవిడ్‌రాజు, నంద్యాల ఎలిషారావు, యడవల్లి రాంబాబు, కలకొండ పరమేశ్, పొట్టేపాక కళ్యాణ్, లింగాల నగేష్, నాగరాజు, రవి, కోటేష్, శ్రీకాంత్, సైదులు, సింగారపు మహేష్, పడాల నరేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ టీమ్‌కు అభినందనలు తెలిపిన వేమూరి

*మునగాల, మార్చి 13 ప్రభాతవార్త*

ఆస్కార్ అవార్డు గెలుచుకున్న ఆర్ఆర్ఆర్ చిత్ర టీమ్‌కు సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ సోమవారం అభినందనలు తెలిపారు. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో నాటు నాటు పాటకు ప్రపంచం గుర్తించదగిన ఆస్కార్ అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. తెలంగాణ యాస, భాష, ఆహారపు అలవాట్లను పాట రూపంలో అందించిన చంద్రబోస్, సంగీత దర్శకుడు కీరవాణి, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, నటులు ఎన్‌టిఆర్, రామ్‌చరణ్, కొరియోగ్రాఫర్ ప్రేమ్‌రక్షిత్, నిర్మాత దానయ్య, దర్శకుడు రాజమౌళిలతో పాటు చిత్ర నిర్మాణంలో పాలుపంచుకున్న టెక్నీషియన్లకు అభినందనలు తెలిపారు.

## గంగమ్మజాతరలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:*

అనుముల మండలం చింతగూడెం గ్రామంలో నిర్వహించిన గంగమ్మతల్లి జాతరలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం యాదవులు అందించిన బేరిని వాయించి కటారులతో విన్యాసాలు చేసి యువలను ఉత్సా హాపరిచారు. ఈసందర్భంగా జైవీర్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, కుందూరు రాజేందర్‌రెడ్డి, కూరాకుల సైదులు, ఉపేందర్‌రెడ్డి, కృష్ణయ్య, సింగం రామయ్య, సోమరాజు, పిల్లి రవి, గిరి, కొండలు, నామ నాగరాజు, గణేష్, తరున్, రవీందర్, నవీన్, గోవిందు, పిల్లి కృష్ణయ్య, సింగం వెంకటయ్య, కూరాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల ఇష్టదైవం గంగమ్మతల్లి

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:*



యాదవుల ఇష్టదైవం గంగమ్మతల్లి అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం అనుముల మండలం చింతగూడెం గ్రామంలోని గంగమ్మతల్లి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే భగత్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెదుద్దలు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, కూరాకుల లింగమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, కొండలు, అంజి, సైదులు, వెంకటేశ్వరులన, అంజయ్య, కూరాకుల సత్యనారాయణ, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, అప్పయ్య, కొట్టేగోని వెంకన్న, పిల్లి వెంకయ్య పాల్గొన్నారు.

## గంగమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:*



అనుముల మండలం చింతగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన గంగమ్మతల్లి జాతరలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా అలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల పోరం అధ్యక్షులు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ముఖ్య సలహాదారులు అవుల యాదయ్య, సర్పంచ్లుఉ కూరాకుల రామయ్య, ధర్మారెడ్డి, వెంకట్‌రమణారెడ్డి, నారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీను, చింతకాయల వెంకటేశ్వర్లు, కిరణ్‌నాయక్, రామునాయక్, బీఅర్ఎస్ నాయకులు వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, మార్చి 13 ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. సోమవారం మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. వైద్యులు అ ందుబాటులో ఉన్నందున కంటి సమస్యలు ఉన్నవారంతా చూయించుకుని ఉచితంగా మందులు అవసరమనుకున్న కళ్లద్దాలు పొందవచ్చన్నారు. దేశానికే ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం డాక్టర్లు శిబిరాలను ఏర్పాటు చేసి పరీక్షలు చేసు ్తన్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండమళ్ల స్వరూపా వెంకన్న, ఎంపిటిసి గోలి సునీత, ఉపసర్పంచ్ లావూరి సునీత, డాక్టర్



లక్ష్మీ ప్రసన్న, అనిత, ఎంపీవో లింగారెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మొల్లమాంబ జయంతి

*కోదాడ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త*

స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో సోమవారం మొల్లమాంబ జయంతి కార్యక్రమాన్ని కుమ్మరి కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొల్లమాంబ జయంతి ఉత్స వాలను అధికారకంగా నిర్వహించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో కుమ్మరి కుండకు ఆదరణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తులు చేసే వారి సంఖ్య చాలా తగ్గిందన్నారు. ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్స హించాలని కోరారు. పట్టణంలో మొల్లమాంబ విగ్రహ ప్రతిష్టకు కృషి చేస్తామన్నారు. కుమ్మరులు ఐకమత్యంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం మొల్లమాంబ జీవిత చరిత్రను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి రామారావు, చలిగంటి రామారావు, లక్ష్మణ్, సిలివేరు నరసింహరావు, గడియారం శ్రీను, చలిగంటి



ప్రసాద్, సలిగంటి మురళి, అఖిల్, సూర్యనారాయణ, దామోదర్, కొలిచలం నరేష్, మొగిలిచర్ల నాగరాజు, సతీష్, దామెర రవి, సిహెచ్. రమేష్, రంగా, శివ, దాము తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడిగా పడిశాల రఘు ఎన్నిక

*కోదాడ రూరల్, మార్చి 13 ప్రభాతవార్త*

కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ అతిథి గృహంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్, టియుడబ్ల్యుజె జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బంకా వెంకటరత్నంల అధ్యక్షతన కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ ఎన్నికలో ఆయనను ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా నందిపాటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గంధం వెంకటనారాయణ, ఉపాధ్యక్షులుగా చింతలపాటి సురేష్, కార్యదర్శులుగా నూకపంగు గోపాలకృష్ణ, శ్రీహరి, కోశాధికారిగా చీమ శేఖర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ ్యక్షుడు పడిశాల రఘు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రఘును పలువురు



ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజెహెచ్ నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు, మాతంగి సురేష్, పూర్ణచందర్‌రావు, కుడుముల సైదులు, మాతంగి సైదులు, మరికంటి లక్ష్మణ్, శ్రీకాంత్, నాగరాజు, తంగెళ్లపల్లి లక్ష్మణ్, నజీర్, మధు, బుచ్చిరాములు, మిట్టపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

*మునగాల, మార్చి 13 ప్రభాతవార్త*



కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను మండల కేంద్రంలో సోమవారం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సిరికొండ అంతయ్య మాట్లాడుతూ తెలుగులో మొట్టమొదటిసారి రామాయణం రాసి తెలుకు ప్రజలకు అందించిన ఘనత మొల్లకే దక్కుతుందన్నారు. ఆనాటి అణగారిన శాలివాహన వర్గాల వారిని చైతన్యపరిచార, సాహిత్య రంగంలో ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. రానున్న జయంతి వేడుకల నాటికి మండల కేంద్రంలో కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# డిపోలో మజ్జిగ పంపిణీ

*కోదాడ రూరల్, మార్చి 13 ప్రభాతవార్త*



స్థానిక ఆర్డీసి డిపోలో సోమవారం టిఎస్ ఆర్‌టిసి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు వేసవి నుండి ఉపశమనం కలిగించడానికి గాను ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ శ్రీహర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులను వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించడానికి మజ్జిగ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సైదులు, సుగుణాకర్, సూపరింటెండెంట్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుకు సిద్ధం కావాలి

*నడిగూడెం, మార్చి 13 ప్రభాతవార్త*

పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుకు సిద్ధం కావాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొ ండ సత్యనారాయణ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి మల్లు స్వరాజ్యం ప్రధమ వర్ధంతిని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాల్లో ఆయన నిర్వహించిన పాత్ర ఏనలేనిదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిసు ్తన్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే జన చైతన్య యాత్రలను విజయవంత ం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొరట్ల శ్రీనివాస్, ఏనుగుల వీరాంజనేయులు, లతీఫ్‌బాబు, తిరపయ్య, సుధాకర్‌రెడ్డి, హనుమయ్య, వెంకటనారాయణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన

*నడిగూడెం, మార్చి 13 ప్రభాతవార్త*



ప్రధాన మంత్రి దిశ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో సోమవారం కంప్యూటర్‌పై అవగాహన కల్పించారు. 14-60 స ంవత్సరాలలోపు వారికి అవగాహన కల్పిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలపై విషయమై వివరించారు. ఇప్పటి వరకు 150 మంది రిజిస్ట్రేషన్ చేయించుకుని పరీక్షలు రాసి సర్టిఫికెట్లు పొందారు. కంప్యూటర్ ఎగ్జామ్ పాసైన వారికి శ్రామిక్ కార్డు ఉచితంగా చేసి రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, బుచ్చిరాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకర్లతో నీటి సరఫరా

*నడిగూడెం, మార్చి 13 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో తాగు నీటి సమస్య ఏర్పడడంతో ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నారు. సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్ ప్రత్యేక చొరవ చూపి నీటి సమస్య తీవ్రంగా ఉన్న వీధుల్లో ఇంటింటికి ట్యాంకర్లతో నీటి సరఫరా చేయిస్తున్నారు. దీంతో కొంత మేరకు జనం ఇబ్బందులు తొలగాయి. మిషన భగీరథ నీరు అందకపోవడం, విద్యుత్: మోటోరుల కాలిపోతుండడంతో గ్రామంలో నీటి సమస్య ఏర్పడింది. ఈ క్రమంలో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా చుట్టుపక్కల గ్రామాల నుండి రెండు ట్యాంకర్లను తెప్పించి మూడు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. అధికారులు కూడా విద్యుత్ మోటార్ల మరమ్మత్తుల విషయంలో చొరవ చూపి తాగు నీటి సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కొనసాగుతున్న ఈజీఎస్ పనులు

*నడిగూడెం, మార్చి 13 ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. బృందావనపురం గ్రామంలో కంపచెట్ల తొలగింపు, కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. కొంత కాలంగా పూడిపోయిన కాలువలకు మహర్ధశ కలిగింది. గుబురుగా కంపచెట్లు పెరిగి రాకపోలకు ఇబ్బందిగా మారడంతో కంపచెట్లను సైతం తొలగిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పనులు ఊపందుకున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నారు.



# బూత్ కమిటీలను పటిష్టం చేయాలి: బీజేపీ పరిశీలకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:**

బూత్ కమిటీలను మరింత పటిష్ట పరిచి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ పరిశీలకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారంన హాలియాలోని పెన్షనర్స్ భవన్‌లో బూత్ స్వశక్తి కరణ్, అభియానన; భారత రాష్ట్రపతి ప్రసంగం, శక్తి కేంద్రాల వర్క్‌షాప్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి శక్తి కేంద్రం పరిధిలో స్వల్పకాలిక విస్తారకులను నియమిస్తూ బూత్ కమిటీలను పటిష్టం చేస్తూ పన్నా ప్రముకులను నియమిస్తూ ప్రతి ఒక్కరిచే బీజేపీ నరల్‌యాఫ్ ఇన్‌స్టాల్ చేపించి పార్టీ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను రపజలకు ష్ఠంగ వివరించాలని సూచించారు. మోదీ నాయకత్వంలో ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సాగర్ నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి,



ప్రధానకార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, పానుగోతు రవికుమార్‌నాయక్, ఎస్.కె. బాబా, కటకం మల్లిఖర్జున్, వివిధ మండాల అధ్యక్షులు, శక్తి కేంనంరద, ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు మెర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:**

హాలియా మున్సిపాలిటీ 4వ వార్డులో రెండవ విడత ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నోముల భగత్ సోమవంంరం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పేదవాడికి స్పష్టమైన కంటి చూపు అందించాలని లక్ష్యంతో పేదల అవసరాల నుంచి పెఉట్టిన ప్రతి కస్టాన్ని సంక్షేమ పథఖాల రూపంలో తీర్చిదిద్దిన ఏకైక నాయకులు సీఏం కేసీఆర్ అని అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, పిఉడిగం నాగయ్య, ఎన్నమల్ల సత్యం, సమీన



అన్వరుద్దీన్, సతీష్, జానకిరాములు, రావిళ్ల చెన్నయ్య, నాయకులు ముత్యాల జానయ్య, మున్సిపాల్ సిబ్బంది, కొడేటా అశోక్, గుండెబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవము దేవతలకు ఆహ్వానప్రార్ధన ఉత్సవం

**మేళ్ళచెరువు మార్చి 13 ప్రభాతవార్త**

స్థానిక మై హోంఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం గరుడవాహనము, గరుడపతాకం ద్వారా సమస్త సకల దేవీ,దేవతలను శ్రీవెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన ప్రార్ధనఉత్సవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. భేరీపూజ, దేవత ఆహ్వానం, తిరువీధి ఉత్సవం, ధ్వజారోహణం, సహస్ర కమలార్చన, శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, నిత్యపూర్ణాహుతి, వేదఇతిహాసపురాణస్తోత్ర దివ్యప్రబంధ పారాయణములు, హారతులు, దైవ నామస్మరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో రామానుజదాసులు చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి,



మునగాల రామమోహనరావు అరుణ, గుడిపుడి సుధాకరరావు అరుణ, నందనముడి శ్రీనివాసరావు అనురాధ, డాక్టర్ నాగేశ్వరరావు, నల్లాన్‌చక్ర వర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, ముడుంబై నర్సింహారంగాచార్యులు, శ్రీమన్నారాయ ణాచార్యులు, నదాదూరు శేషాచార్యులుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త**



సూర్యపేట జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కా ర్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల తహసిల్దార్ వి.సరిత కోరారు.సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో అధికారులతో పాల్గొని మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్నసమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తామన్నారు. మండలపరిధిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివోశంకరయ్య, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఏపివో శేఖర్, ఎంపివో విజయకుమారి,వైద్యాధికారిసీతామహలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు యశోద, రాజ్యలక్ష్మి, మిషన్ భగీరథ డీఈ మహేష్, ఇరిగేషన్ అధికారి రాజేశ్వరి, ఐకెపి జైత్రాం తదితరులు పాల్గొన్నారు.

# వైటిపిఎస్ రైల్వేలైన్ పనులు అడ్డుకున్న రైతులు

**దామరచర్ల మార్చి 13 ప్రభాతవార్త**



తమకు పరిహారం చెల్లించకుండా తమ భూములలో పనులు చేయవద్దంటూ మండలంలోని నర్సాపురం గిరిజన రైతులు యాదాద్రి థర్మల్ పవర్‌ప్రాజెక్ట్ కోసం నిర్మిస్తున్న రైలుమార్గం నిర్మాణ పనులను అడ్డుకున్న సంఘటన సో మవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ రైల్వేలైన్ ఏర్పాటుకోసం తమ భూము లను తీసుకున్న అధికారులు ఇంత వరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయకపోవడమేగాక ఎలాంటి పరిహారం అంద జేయకుండానే మభ్యపెడుతూ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విలువైన తమసాగుభూములు తీసుకోవడమే కాకుండా కాలయాపన చేస్తూ తమ పని తాము చేసుకుపోతున్నారని ఇకపై ఎలాంటి పరిణామాలు జరిగినా పనులు అడ్డుకుంటామని అన్నారు. దీంతో అధికారులు అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో గాసీరాం, శ్రీను, రఘు, వినోద్, సైదా, సక్రు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.10 వేల విరాళం అందజేత

**నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని శివాజీనగర్‌కు చెందిన పారిశుద్ధ్య కార్మికుడు ఇంజమూరి మట్టయ్య భార్య అరుణ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థి క సహాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆపదలోఉన్న వారిని ఆదుకోవడానికి లయన్ ్స్‌క్లబ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. సేవాభావంతో లయన్స్‌క్లబ్ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రా మస్వామి, మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాస్, డైరెక్టర్లు కర్రి సూర్యనారాయణరెడ్డి, లింగనబోయిన రామకృష్ణ, విశ్వనాధ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త**

నేరేడుచర్లలోని కృష్ణవేణి పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థీ ని విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా ఉత్సాహంగా పాల్గొని ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్‌గా మల్లిక, కలెక్టర్‌గా తేజస్వి, ఆర్డీవోగా భాగ్యరేఖ, విద్యాశాఖ మంత్రిగా స్ఫూర్తి,



పార్లమెంట్ సభ్యుడిగా రాకేష్‌రెడ్డిలు తమ బాధ్యతలలో అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎలక శ్రీనివాసరెడ్డి, పాఠశాల డైరెక్టర్లు జగన్‌మోహన్‌రెడ్డి, మురారిశెట్టి రమేష్, కట్ట నళిని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని తహసిల్దార్‌కు వినతి

**నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో ప్రభుత్వ భూములలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సోమ వారం నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ సరితకు వినతిప త్రాన్ని అందజేశారు. మున్సిపాల్టీ పరిధిలోని 243, 244, 250, 253, 358,479 సర్వేనెంబర్లలోగల ప్రభుత్వ భూమిని ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్లి నిరుపేదలకు పట్టాలివ్వాలని వనితిపత్రంలో కోరారు. ఈ కార్య క్రమంలో వాసా పల్లయ్య, వాసా క రుణాకర్, లక్ష్మి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## తెలుగు చిత్రానికి ఆస్కారం రావడం పట్ల హర్షం

**నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త**

తెలుగు చిత్రానికి ఆస్కార్ అవార్డ్ రావడం పట్ల తెలంగాణ ప్రజానాట్య మండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. తెలుగు చలనచిత్రపరిశ్రమకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఆర్ఆర్ఆర్ చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ప్రపంచ వేదికపై తెలుగు సినీ కీర్తి పతకాన్ని రెపరెపలాడించారని, చిత్ర దర్శకుడు రాజమౌళి తన అసమాన ప్రతిభా పాటవాలతో తెలుగు కీర్తిని ఖండాంతరాలకు వ్యాపింపజేయడం అభినందనీయమన్నారు. నాటు నాటు పాటకు ఒరిజినల్ సాంగ్ అవార్డ్ రావడం తెలుగు చలనచిత్ర కీర్తి కిరీటంలో కలికి తురాయిగా మిగిలిపోతుందని పేర్కొన్నారు.

# అసైన్డ్, పోడు భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలంటూ సిపిఐ ఆందోళన

*దామరచర్ల మార్చి 13 ప్రభాతవార్త*

పెండింగ్‌లోఉన్న అసైన్డ్, పోడు భూములు, పార్ట్ బిలో ఉన్న భూములకు వెంటనే నూతన పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందజేయాలంటూ సిపిఐ నాయకులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలపరిధిలో సర్వేనెం.148 అసైన్డ్ ల్యాండ్‌లో ఇప్పటికే రెండు సార్లు సర్వే చేసి పాస్‌పుస్తకాలు ఇవ్వలేదని, రాజగట్టు శివారు సర్వేనెం.826, తాళ్లవీరప్పగూడెంలో సర్వేనెం.98, 95లలో పోడు భూముల రైతులకు సర్వే చేసినప్పటికీ ఇంతవరకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వలేదని, గతంలో పట్టాలు ఉన్నవారికి కూడా దాదాపు 2,500 మంది రైతులకు నూతన పాస్‌పుస్తకాలు అందజేయకపోవడం వలన ప్రభుత్వం అందించే అన్నిరకాల సదుపాయాలకు దూరంగా ఉండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిపి.ఖాదర్‌కు అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల కార ్యదర్శి ధీరావత్ లింగానాయక్, ధనావత్ శాంతి, జమ్ముల కోటయ్య, రాము, రతన్‌సింగ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

*మఠంపల్లి మార్చి 13 ప్రభాతవార్త*

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి అన్నారు. సోమవారంమండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ముడావత్ పార్వతి అధ్యక్షతన కోఆర్డినేషన్ మీటింగ్ జరిగింది. ఇట్టి కా ర్యక్రమంలో మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని సూచించారు. యువత మొబైల్ వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్య ంలో దీనిని అదనుగా భావించిన సైబర్ నేరగాళ్లు వివిధ వెబ్‌సైట్‌ల నుండి మెసేజ్‌ల రూపంలో, ఫోన్‌కాల్ ్స రూపంలో వారి ఓటిపిని సేకరించి బ్యాంక్ అకౌంట్‌లోని నగదును కాజేస్తున్నారని, ముఖ్యంగా యువత ఈజీ మనీకి అ లవాటు పడి ఇలాంటి వెబ్‌సైట్‌లను నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఎవరైనా ఇలాంటి మోసానికి గురైతే వెంటనే సంబంధిత 1930 నెంబర్‌కు డయల్ చేసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లి పరిషా ్కరం పొందాలని కోరారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ సాయగౌడ్, ఎంపిడివో జానకిరాములు, ఎంఈవో శత్రునాయక్, వివిధ శాఖల అధి కారులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో ఉన్నత విద్యను అభ్యసించాలి

*చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని జెడ్పీ, ఎంపిపి పాఠశాలల్లో సోమవారం దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు డా॥ శశిధర్ ఆద్వర్యంలో వైద్యులు వైద్య పరీక్షలను నిర్వహించిన వారికి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సుమారు రూ.5 లక్షలతో సమకూర్చిన ఉచిత నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్స్, స్కూల్ బ్యాగులు, హార్లిక్స్ ప్యాకెట్స్, షూజ్, సాక్స్‌లను మున్సిపల్ చైర్మన్ రాజు పంపిణీ చేశారు. దాతలు అందించిన తోడ్పాటును సద్వినియోగం చేసుకుని



ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండమీది మల్లేశం, బత్తుల స్వామి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంటకరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# ఆంథోల్ మైమస్మ ఆలయ హుండీ ఆదాయం రూ.12.23 లక్షలు

*చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన రహదారిపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు సోమవారం ఆలయ ఆవరణలో నిర్వహించారు. దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కె.మహేందర్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన హుండీ లెక్కింపు గడిచిన 101 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.12,23,603లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి చిట్టేడి వెంకట్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, సభ్యులు సుంకరి రమేష్, ఉప సర్పంచు మల్కాజిగిరి కృష్ణ, బ్యాంకు సిబ్బంది, పోలీసు, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మొల్ల గొప్ప ఆదర్శ మహిళ : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 13 ప్రభాతవార్త*

కవయిత్రి మొల్ల గొప్ప ఆదర్శ మహిళ అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల కేంద్రంలో శాలివాహణ సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబ 583వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన మొల్లమాంబ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం రాఘవేంద్ర గార్డెన ్సలో కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలేవేరు అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16వ శతాబ్దం శ్రీకృష్ణదేవరాయల కాలంలో వాల్మీకి చరించిన సంస్కృత రామాయనాన్ని కవయిత్రి మొల్ల తెలుగులోకి అనువాదించారన్నారు. అతి తక్కువ సమయంలో రామాయణాన్ని మనకు అందించిన మొల్ల గొప్పతనంను ఆయన ఈ సందర్భంగా ప్రస్తుతించారు. ఆమె విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. కుమ్మరి వృత్తిని పరిరక్షించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్లకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సర్పంచు శ్రీహరి, కుమ్మరి సంఘం నాయకులు కృష్ణయ్య, నారాయణపురం కుమ్మరి సంఘం గౌరవ అధ్యక్షులు చిలువేరు వీరేశం,



చిలువేరు అంజయ్య, చిలువేరు సురేష్, చిలువేరు అంజయ్య, సురేష్, తెలంగాణ భిక్షం, రత్తిపల్లి యాదయ్య, చిలువేరు నర్సింహా, బొడ్డుపల్లి గాలయ్య, సతీష్, భిక్షపతి, బొడ్డుపల్లి కష్ణ, చిలువేరు రమేష్, వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## గరిడేపల్లి మండల టిడిపి అధ్యక్షుడిగా నాగయ్య

*గరిడేపల్లి మార్చి 13 పభాతవార్త*



గరిడేపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునిగా కీసరి నాగయ్య నియమితులైనారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తానని, ప్రతినిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీకి పూర్వవైభవం తేవడానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చ ంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ ్వర్, నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుడు నెల్లూరి దుర్గాప్రసాద్, నియోజకవర్గ నాయకుడు మండవ వెంకటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కవిత జన్మదిన సంబరాలు

*నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త*



ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన సంబరాలను సోమవారం నేరేడుచర్లలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్ష ం, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, కల్లూరు సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, మాజీ మార్కెట్‌కమిటి చైర్మన్ వల్లంశెట్లరమేష్‌బాబు, బక్కయ ్యగూడెం ఉపసర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, మండల యువజనవిభాగం అధ్యక్షుడు నందిపాటి హిందుజ, అనంతరెడ్డి, కెఎస్ఎన్.రెడ్డి, నాగార్జున, ాగరాజు, నారాయణ, వినోద్,సైదులు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా రాంరెడ్డి

*మఠంపల్లి మార్చి 13 ప్రభాతవార్త*



మండలంలోని చౌటపల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గ్రామశాఖ అధ్ యక్షు డిగా కొండేటి రాంరెడ్డి, ఉపాధ్యక్షునిగా గుండెపంగు సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా గుండెపంగు ముత్యాలు, మరో 10మంది కమిటి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సోమవారం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రాబోయే ఎన్నికలలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక ్కరికి వారు కృతజ్ఞ తలు తెలిపారు.

## దిర్శించర్ల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

*నేరేడుచర్లరూరల్ మార్చి 13 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా దీక్షిత, జిల్లావిద్యాశాఖాధికారిగా నాగసింధు, మండల విద్యాధికారిగా యా మిని, ప్రధానోపాధ్యాయులుగా నందు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార ్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్ట మాధవి, బట్టు మధు, ఉపాధా ్యయులు డి. వెంకటలక్ష్మి, డి.స్వాతి, విద్యాకమిటి చైర్మన్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన లక్ష్మీనారాయణ స్వామి ఉత్సవాలు

*బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని వెలగలేటి నర్సింహాచార్యులు పాంచరాత్ర ఆగమ పండితులు యాగ్నికులుచే అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా సంతాన ప్రాప్తి కోసం మహిళలు పాల్గొని ధ్వజారోహణ పూజల్లో గరిట ముద్దలు యాద్మికులచే అందుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ రాచమల్ల లక్ష్మి పద్మావతి శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు బచ్చు అశోక్‌కుమార్‌గుప్తా, సోము రమేష్, డబ్బీకార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, మెరుగు శివకుమార్, కో-ఆప్షన్ సభ్యులు మడుపు రాకేష్, దేవులపల ఇల హనుమాన్, సిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ చెరుకు కుమార్‌గౌడ్, మంద లక్ష్మీనారాయణ, పొట్టినగారి శివ, నకిర్త అశోక్, మెరుగు లక్ష్మీనారాయణ తదితరులున్నారు.





# వెంకిర్యాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయ నిర్మాణం కోసం విరాళం

*బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ పున నిర్మాణం కోసం మాజీ ధర్మకర్త కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి కుమారులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, కసిరెడ్డి జగన్మోహన్‌రెడ్డిలు కుటుంబ సమేతంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ రాజగోపురం, విమాన గోపురం నిర్మాణాల కోసం సమకూర్చిన రూ.లక్షా 116లను ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మి పద్మావతి శ్రీనివాస్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు బచ్చు అశోక్‌కుమార్‌గుప్తా, సోము రమేష్, డబ్బీకార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, మెరుగు శివకుమార్, కో-ఆప్షన్ సభ్యులు మడుపు రాకేష్, దేవులపల ఇల హనుమాన్, సిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ చెరుకు కుమార్‌గౌడ్, మంద లక్ష్మీనారాయణ, పొట్టినగారి శివ, నకిర్త అశోక్, మెరుగు లక్ష్మీనారాయణ తదితరులున్నారు

# భారత దేశాన్ని సుభిక్షంగా మార్చేందుకు యువత ముందుకు సాగాలి

*బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో దేశ నిర్మాణంలో యువత పాత్ర అన్న అంశంపై సోమవారం సెమినార్ నిర్వహించారు. ఈ సదంర్భంగా యువచేతన జాతీయ కన్వీనర్లు స్వామి అభిషేక్ బ్రహ్మచారి, రోహిత్ కుమార్ సింగ్‌లు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువ వైద్యుల పాత్రను నొక్కి చెప్పారు. రోగులకు చికిత్స చేయడంతో పాటు యువ వైద్యుల సామర్థ్యానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా అవార్డు పొందిన ఎయిమ్స్ గార్బేజ్ టు గ్రీన్ ప్రాజెక్టు గురించి ఆయన ప్రస్తావించారు. దేశాన్ని సుభిక్షంగా మార్చేందుకు యువత ముందుకు సాగాలని స్వామీజి పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు సహాయం చేసే యువ వైద్యులకు అతను ప్రాముఖ్యత ఇచ్చాడు. రోహిత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ దేశ ప్రగతికి యువత అందిస్తున్న సహకారాన్ని నొక్కి చెప్పారు. దేశాని ్న ప్రపంచానికే ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం యువ వైద్యులు నిరంతరం పాటుపడాలన్నారు. ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా



ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాటియా తన యవ్వనం నుంచి ఉదాహారణలను అందించడం ద్వారా సంస్థలోని యువ విద్యార్థులను దేశ నిర్మాణానికి దోభదపడేలా ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్‌లోని ఎంబిబిఎస్ విద్యార్థులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కోసం విరాళం

*బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జంపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కోసం మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి గ్రానైట్ ఏర్పాటు కోసం సమకూర్చిన రూ.1 లక్ష విరాళాన్ని సోమవారం అందజేశారు. అదే విధంగా కోలాటం నేర్చుకుంటున్న మహిళలకు సమకూర్చిన రూ.10 వేలను ఆయన కోలాట బృందానికి అందజేశారు. ఈ క్యాక్రమంలో జంపల్లి ఎంపిటిసి ముడావత్ వాణి వీరు నాయక్, సర్పంచు బాలరాజుగౌడ్, శంకర్, విద్యా నాయక్, శంకరమ్మ, అర్చన, ప్రవీణ, కల్పన, భువనేశ్వరీ, సరిత తదితరులున్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 13 ప్రభాతవార్త*

గ్రామ పంచాయితీ కార్మికులకు కనీస వేతనచట్టం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్మికులు సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఎంపిడివో కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన అనంతరం ఎంపిడివో శాంతికుమారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు శీలం శ్రీను మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా బీబీపేట గ్రామపంచాయితీ కార్మికుడు నెల నెల వేతనాలు అందకపోవడం వలన అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది ఖచ్చితంగా ప్రభుత్వ హత్యేనని తక్షణమే బాబు కుటుంబాన్ని ఆదుకోవాలని, గ్రామ పంచాయితీ కార్మికులకు కనీస వేతనచట్టం అమలు చేసి నెల నెలా జీతాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలోసిఐటియు అనుబంధ గ్రామ పంచాయితీ కార్మికులు సురభి




వెంకటేశ్వర్లు, ఉప్పల వీరారెడ్డి, సలికంటి శ్రీను,చంటి, రత్నం, కొండల్, ఎల్లమ్మ, సైదమ్మ, హుస్సేన్, గౌస్, నాగరాజు, వెంకటరెడ్డి, పుల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనా ్నరు.

# బిఎన్‌రెడ్డి శతజయంతి సభను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ రూరల్, మార్చి 13 ప్రభాతవార్త*



ఈనెల 15న మిర్యాలగూడ పట్టణంలో కామ్రేడ్ బీమిరెడ్డి నర్సింహ్మారెడ్డి శతజయంతి ముగింపు సభను నిర్వహిస్తున్నట్లు ఎంసిపిఐయు కేంద్ర కమిటి సభ్యులు వస్కుల మట్టయ్య పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో విశాలాంధ్ర అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధుడు, మాజీ శాసనసభ, పార్లమెంట్ సభ్యులు, ఎంసిపిఐయూ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బీమిరెడ్డి నర్సింహ్మారెడ్డి శతజయంతి వారోత్సవాల ముగింపు సభకు పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి మద్దికాయల అశోక్, తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గాదగోని రవితో పాటు రాష్ట్ర నాయకత్వం వామపక్ష పార్టీల నాయకులు హాజరువుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంసిపిఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, గోపి, జ్యోతి, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

*హుజూర్‌నగర్ మార్చి 13 ప్రభాతవార్త*



తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను పట్టణజాగృతి ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి భారీ కేక్ కట్ చేసి ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం జాగృతి జిల్లా నాయకులు ఎస్‌కె.మస్తాన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసిన గొప్ప మహిళ కవిత అని , నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్న ఎమ్మెల్సీ కవితపై సిబిఐ, ఈడి నోటీస్ పేరుతో వేధించడం అన్యాయమన్నారు. కవితక్కకు అండగా యావత్ తెలంగాణ సమాజం అండగాఉంటుందన్నారు. తెలంగాణ జాగృతి నాయకులు కె.ఎస్.ఎన్.రెడ్డి, గోవర్ధన్,నారాయణ, సత్యనారాయణరెడ్డి, సుధాకర్, లక్ష్మి, రహిమ, నర్సింహారావు,సుబ్బారావు,వెంకటేశ్వర్లు,బద్రి, ఉమ,నాగమణి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ క్రైం, మార్చి 13 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా విభాగం అధ్వర్యంలో సోమవారం భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు , మిర్యాలగూడ నియోజకవర్గ యువనేత, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థల సమక్షంలో కేక్‌కట్ నాయకులు కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్, రమేష్, ఐల వెంకన్న, సాధినేని శ్రీనివాస్‌రావు, భీమానాయక్, వజ్రం, శ్రీనివాస్, రాంసింగ్, లలిత, కోదాటి రమ, దినేష్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## -సిఐ రాఘవేందర్

*మిర్యాలగూడ క్రైం,మార్చి 13 ప్రభాతవార్త*

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపరాదని ఒన్‌టౌన్, టూటౌన్ ఇంచార్జ్ సిఐ రాఘవేందర్ అన్నారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అదేశాల మేరకు సోమవారం ఒన్,టూటౌన్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ ఒన్‌టౌన్, టూటౌన్ ఇంచార్జ్ సిఐ రాఘవేందర్ తెలిపారు. వాహనాలు నడుపుతున్న వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి వాహనం నడిపే వ్యక్తి బైక్ రిజిస్ట్రేషన్ దృవపత్రాలు, లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఒన్‌టౌన్, టూటౌన్, ట్రాఫిక్



స్టేషన్ల పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న 59 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అయన వెంట ట్రాఫిక్ ఎస్ఐ అర్.కోటేష్, ఎస్ఐలు సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బంది సర్దార్‌లున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను బూత్‌స్థాయిలో గడపగడపకూ తీసుకెళ్లాలి

## - నల్లగొండ జిల్లా ఇంచార్జి ప్రదీప్

*మిర్యాలగూడ అర్బన్, మార్చి 13 ప్రభాతవార్త*

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతం ప్రచారం చేయాలని నల్లగొండ జిల్లా ఇంచార్జ్ ప్రదీప్ అన్నారు. సోమవారం జరిగిన మిర్యాలగూడ నియోజవర్గస్థాయి బూత్ స్వశక్తి కిరణ్ అభియాన్ కార్యక్రమం మిర్యాలగూడ బిజెపి అసెంబ్లీ క్వనర్ రతన్‌సింగ్‌నాయక్ జరిగిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను బూత్‌స్థాయిలో గడపగడపకు చేర్చి, ప్రధాని దేశానికి అభివృద్ధి పథంలో నడుపుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకే కేంద్ర ప్రభుత్వం పథకాలను అందించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగవేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపున్చిరు. జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నీళ్లు నిధులు నియమాకాల కోసం తెచ్చుకున్న తెలంగాణ నేడు కల్వకుంట్ల కుటుంబ పాలనైందని, ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పాలక్ కవితదశరథరాజ్ మాట్లాడుతూ భారతీయ జనతా



పార్టీ కమలం పువ్వు గుర్తుని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు కొండేటి సరిత, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారాంరెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, పట్టణ అధ్యక్షులు దొండపాటి వెంకట్‌రెడ్డి, సాంబమూర్తి, విద్యాసాగర్, కొండల్, జానకిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినిలుఅభినందించిన ఎన్‌విటి

*కొండమల్లేపల్లి,మార్చి13,ప్రభాతవార్త:*

డిల్లీలో జరగబోయే జాతీయస్థాయి కరాటే పోటీలకు కొండమల్లేపల్లి కస్తూరిబా పాఠశాల విద్యార్థినిలు ఎంపికయ్యారు.దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు పి.కృష్ణవేణి, ఏ.నాగేశ్వరి, జె.పూజిత, వి.వినయలను స్థానిక కస్తూరిబా పాఠశాల ఆవరణలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి, అసోసియేషన్ సభ్యులతో కలిసి సోమవారం శాలువాలతో సత్కరించి ,మెడల్స్, మెమొంటోలు, సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు, కళాకారులకు దేవరకొండ స్పోర్ట్స్ ఎల్లప్పుడూ అండగాఉంటుందని, సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.అదేవిదంగా డిల్లీలో జరగబోయే జాతీయస్థాయి కరాటే పోటీలకు సెలక్టయిన విద్యార్థినిలకు దేవరకొండ స్పోర్ట్స్ అండగా ఉంటుందని, ఇంతమంచి శిక్షణ అందించిన కరాటే మాస్టర్ శ్రీనును అభినందించారు.స్మార్ట్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. అదేవిదంగా తల్లిదండ్రులు పిల్లల నడవడికను గమనిస్తూ ఉండాలని, వారు మంచి మార్గంలో నడిచేలా



ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తల్లా శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిశోర్, ఎండి ఖాజా, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్,కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ అశ్రతమునిసా బేగం,సిబ్బంది విమల ,స్వప్న, జ్యోత్స్న,ఆదమ్మ, అంజమ్మ, సుజాత, చంద్రకళ, నస్రీన్ బేగం, కమల,అంజి, అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు ,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని,కృషి చేయాలి

*కొండమల్లేపల్లి,మార్చి13,ప్రభాతవార్త:*

విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకుని,లక్ష్యాన్ని సాధించేవరకు కృషి చేయాలని హెచ్‌ఎం. క్రాంతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్తబావి ప్రాథమికపాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అద్యాపకులుగా వ్యవహరిస్తూ పాఠాలు అద్భుతంగా బోధించడం చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఇటీవల నూతనంగా కొత్తబావి అంగన్వాడీ టీచర్‌గాబాధ్యతలు చేపట్టిన మార్గం పద్మ శేఖర్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు.నూతన బాధ్యతలు చేపట్టిన ఆమెను పలువురు



అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏర్కొండ రాము, నరేందర్, మావిళ్ల శేఖర్ , ఈరమ్మ, సత్తమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

*దేవరకొండ,మార్చి13,ప్రభాతవార్త:*



జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను దేవరకొండ పట్టణంలో బిఆర్‌ఎస్ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు ఘనంగా నిర్వహించారు. దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని కేక్ కట్‌చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరుగునపడిన తెలంగాణ సంస్కృతిని కవిత విశ్వవ్యాప్తంగా జాగృతి చేశారని , తెలంగాణ ఉధ్యమ

జ్వాల అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపిపి నల్లగసు జాన్ యాదవ్, జెడ్‌పిటిసి మారుపాకుల అరుణసురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, జాగృతి అధ్యక్షుడు లక్కవరం మల్లయ్య, వాడిత్య దేవేందర్, పొన్నబోయిన సైదులు, చెరుపల్లి జయలక్ష్మి,తస్కిన్ సుల్తానా, బొడ్డు గోపాల్ గౌడ్, బిఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,చిత్రం ప్రదీప్,మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్,నోముల యాదయ్య, కావాటి అంజి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు, చిత్రం,సోబు,రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య

*దేవరకొండ,మార్చి13,ప్రభాతవార్త:*



రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నేరేడుగొమ్ము మండలంలోని చర్లతండా గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నేనావత్ పుల్‌సింగ్ (55) అనే రైతు 10ఎకరాల్లో వేరుశనగ పంట వేశారు. నక్కలగండి ఎస్‌ఎల్‌బిసి వాగుతో ఉన్న మూడు బోర్లు ఎండిబోగా పంట చేతికిరాక మనస్థాపానికి గురై ఉరి వేసుకుని చనిపోయాడు. ఈ సందర్భంగా మాజి మార్కెట్‌కమిటి చైర్మన్ కుక్కముళ్ల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్యానాయక్, గ్రామ సర్పంచ్ కేతావత్ గణేష్, నాయక్, మాజి ఎంపిపి గిరి , యాదయ్య, మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుడికి భార్య రంగి, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## - ఎంపిపి బాలాజీనాయక్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిపి ధనావత్ బాలాజీనాయక్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని చిట్యాల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ంలో రెండు రోజులపాటు కంటి వెలుగు శిబిరంను నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కుర్ర సేవ్య, గ్రామసర్పంచ్ బొమ్మరబోయిన నాగేంద్ర,రామారావు, మండల బిఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ భూమి కబ్జా ... దర్జాగా అమ్మకం

*దామరచర్ల మార్చి 13 ప్రభాతవార్త*

భూకబ్జాలకు కేరాఫ్‌గా మారిన దామరచర్ల మండలకేంద్రంలో మరో కబ్జా కహాని తాజాగా వెలుగు చూసింది. ప్రభుత్వ జాగాలో రెండు దశాబ్దాల క్రితం కూలీ నాలి చేసుకునే బడుగు జీవులు ఇండ్ల స్థలాలు నిర్మించుకున్నారు. అనంతరం అధికారులు వారికి పట్టాలు ఇచ్చారు. కాలనీవాసులందరికీ భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా 10 గుంటల భూమిని కేటాయించారు....అప్పట్లోనే దానిలో ఒక కులసంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శంకు స్థాపన చేసి బోరు కూడా వేశారు. ఆపై నిధుల కొరతతో వదిలివేయడంతో ఖాళీగా ఉన్న విలువైన ఆ జాగాపై ఆ కుల సంఘానికి చెందిన ఒక నాయకుడు కన్నేసి గుట్టుగా ఇప్పటికే కొంత భూమిని ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకోవడమే గాక మిగిలిన భూమిని కూడా హస్తగతం చేసుకునేందుకు రాత్రికి రాత్రే ఆ భూమిలో ట్రాక్టర్‌తో రాళ్ల వేస్తుండటంతో



అడ్డుకున్న కాలనీవాసులను బెదిరిం పులకు గురి చేయడంతో కాలనీ వాసులు అధికారులకు గ్రామపెద్ద లకు ఫిర్యాదు చేసిన సం ఘటన సోమవారం చోటు చేసు కుంది. దామరచర్ల మండల కేంద్రంలోని సర్వేనెం .825లో దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమి విస్తరించి ఉంది. ఈ భూములలో ఇప్పటికే కొందరు కబ్జాదారులు బినా మి పేర్లతో ఆక్రమించినవారు కొందరైతే పక్కనే ఉన్న పట్టాభూముల సర్వే నెంబర్లు వేసి ఈ భూములను అమ్ము కున్న వారు మరికొందరని ఆరోపణలు వెల్లువెత్తుండగా దాదాపు 50 ఎకరాలలో మండల కార్యాలయాలు, గిడ్డంగు లు, ఆస్పత్రి, గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు కేటాయించడం జరిగింది. దాదాపు 50ఎకరాలలో పేదవారు పాతికేళ్ల



క్రితమే ఆక్రమించి గుడిసెలు వేసుకోవడంతో ఆపైన అధికారులు వారికి పట్టాలు అందజేశారు. కాలనీవాసుల భవిష్యత్ అవసరాల కోసం గ్రామపెద్దలంతా కలిసి 10గుంటల భూమిని కేటాయించారు. 2002లోనే అందులో కొంత వడ్డెరసంక్షేమ సంఘం భవనం నిర్మించేందుకు శంకుస్థాపన చేసి బోరుకూడా వేయడం జరిగింది. కాగా నిధుల కొరతతో పునాదుల వద్దే ఆగిపోవడంతో ఖాళీగా ఉన్న ఆ చోటుపై ఆసంఘానికి చెందిన నాయకుడు ఒకరు కన్నేసి ఇప్పటికే 4 గుంటలు ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకున్నాడని మిగిలిన భూమిని కూడా కబ్జా చేసేందుకు ఆదివారం ట్రాక్టర్‌తో రాళ్లు తోలుతుండగా కాలనీవాసులు అడ్డుకున్నారు. దీంతో తన కుటుంబ సభ్యు లతో కలిసి కాలనీవాసులపై బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ ఆరోపిస్తూ అధికారులకు గ్రామసర ్పంచ్ బంటు కిరణ్, ఇతర ప్రజాప్రతినిధులు, పెద్దలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. చదువులకోసం తమ పిల్లలు హై వే దాటి కిలోమీటర్ దూరం వెళ్లాల్సి వసు ్తందని, ఆస్పత్రికి పోవాలన్నా నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ కాలనీ అవసరాల కోసం కేటాయించిన ఆ భూమిలో కబ్జాలు తొలగించి పాఠశాల, ఆరోగ్యకేంద్రం, అంగన్‌వాడీ భ నముల లాంటివి ఏర్పాటు చేయాలని కాలనీవాసుల డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంచాల శివ, అజీ ్మరా మాలునాయక్, ఎస్‌కె.సుభానీ, కోటగిరి లక్ష్మణ్, శ్రీను, రాంబాబు, రాజేష్, ఉమామహేశ్వరి, లక్ష్మి తదిత రులు పాల్గొన్నారు.

# పుస్తెల తాడు దొంగల కథకు తెర

**-మహిళ మెడలో పుస్తెల తాడు దొంగిలించిన దొంగలను పట్టుకున్న రాచకొండ పోలీసులు**

## వివరాలు వెల్లడించిన డీసీపీ రాజేష్‌చంద్ర

*వలిగొండ, ప్రభాతవార్త :*

ఈ నెల 11న మండలంలోని వేములకొండ గ్రామశివారులో వ్యవసాయ పొలంలో పనిచేయుచున్న సాగంటి మంగమ్మ మెడలో నుండి గుర్తు తెలియని వ్యక్తి మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడును దొంగలించగా వలిగొండ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు 48 గంటలు గడవక ముందే పోలీసులు తెర దింపారు. చాకచక్యంగా దొంగలను పట్టుకుని శభాష్ పోలీసు అనిపిస్తూ బాధితుల మన్ననలు పొందారు. వివరాలలోకి




వెళ్ళగా .. నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని నాగారం క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలో అనుమానాస్పదంగా కనిపించిన రామన్నపేట నివాసి బైరబోయిన వినయ్ (తండ్రి పేరు రమేష్, 23 సంవత్సరాలు, వృత్తి : ప్రైవేటు సెక్యూరిటీగార్డ్), అతని మిత్రుడు మేకల సంపత్ (తండ్రి పేరు వెంకటేషం, వయస్సు 21 సంవత్సరాలు, వృత్తి డెకరేషన్ వర్కర్)లను అదుపులోకి తీసుకుని విచారించగా నిజం ఒప్పుకున్న పోలీసులు తెలిపారు. ఈ మేరకు భువనగిరి జోన్ డీసీపీ రాజేష్‌చంద్ర భువనగిరిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఏ1 నిందితుడు విజయ్ మోత్కూరులోని ప్రైవేటు బ్యాంకులో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడి డబ్బు అవసరం ఉండడంతో సులువు మార్గంలో డబ్బు సంపాదించాని ఉద్దేశ్యంతో ఒంటరి మహిళలను ఎంచుకుని నేరానికి పాల్పడ్డారని వివరించారు. అదేవిధంగా ఏ2 మేకల సంపత్‌ను తోడు తీసుకుని భువనగిరిలో అమ్మేందుకు వెళ్తుండగా చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని అన్నారు. ఈ దీంతో బాధితుల ఆనందానికి హద్దు లేకుండా పోయింది. ఆరుగాలం కష్టపడి రూపాయి రూపాయి కూడగట్టుకుని సొమ్ము చేయించుకుంటే అకస్మాత్తుగా తమ వద్దకు సహాయం కోసం వచ్చినట్లు వచ్చి క్షణాల వ్యవధిలో తమ సొమ్మును అపహరించుకుపోయారని, బంగారు పోయిందనే ఆలోచనతో నిద్రాహారాలు మాని కన్నీరుమున్నీరయ్యామని అన్నారు. ఈ దొంగల కథకు తెర దింపిన పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో రామన్నపేట

## ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి:

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :*

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అధనపు కలెక్టర్ భాస్కర్‌రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ గ్రామాల నుంచి ప్రజల అర్జీలను భూ సమస్యలు,



భూమి సర్వేకు, పించన్లు, డబుల్‌బెడ్‌రూమ్‌ల కోసం అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు.

# నేడు అమరవీరుల స్మారక భవనం ప్రారంభోత్సవం

**హాజరుకానున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

*మాడ్గులపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*

మాడ్గులపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం పూర్తిచేసుకున్న సీపీఎం పార్టీ మండల కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన పార్టీ కార్యాలయం, అమరవీరుల స్మారక స్థూపం ప్రారం భోత్సవ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి



సీతారాములు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, నల్లగొండ, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల నరసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గ్రామశాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు సానుభూతిపరులు, ప్రజాసంఘాల సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, ఇందుగుల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎర్ర కన్నయ్య, మండల నాయకులు చారి, అంజయ్య, నాగమ్మ, పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, పరుశురాములు, మల్లారెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన సంత్ సేవాలాల్

## మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

*నూతనకల్, మార్చి 13, ప్రభాతవార్త:*





గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుబావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో గిరిజన బంజారాలకు గుర్తింపు తెచ్చిన మహానుబావుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ సేవలను గుర్తించిన ప్రభుత్వం దేశంలో కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. అంతకుముందు సేవ్‌లాల్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్ ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ తీగల కరుణ శ్రీదర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు మున్న మల్లయ్య, కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, వివిధ గ్రామాల ఎంపీపీలు, జెడ్‌పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ సర్పంచులు, ఎంపీటీసీలు పిడి కిరణ్‌కుమార్, ఎమ్మార్వో జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిరా బంజారా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.